సంపుటం 12 సంచిక 38

రిజిస్టరీ నం H 46 స్థాపితం 1925

గోలకొండపత్రిక

9-2-1959 హైదరాబాద్ సోమవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

ఫిలిం వ్యవహారాల్లో శిక్షణ సంస్థ

బొంబాయిలో స్థాపనకు కేంద్ర నిర్ణయం

బొంబాయి, ఫిబ్రవరి 8 ఫిలిం విచారణా సంఘం సిఫార్సులనుసరించి సినిమాటోగ్రఫీ, డైరెక్షన్, ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ మున్నగు చలనచిత్ర పరిశ్రమలకు చెందిన సాంకేతికాంశాల్లో శిక్షణ నిచ్చేందుకు ఒక సంస్థను బొంబాయిలో స్థాపించడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించింది

ఫిలిం డివిజన్ అసిస్టెంట్ చీఫ్ ప్రొడ్యూసర్ శ్రీ కె ఎల్ ఖాండ్‌పూర్ యీ స్కీము వివరాలను తయారుచేస్తారు

భారత్ బిజిలీ

ఎలక్ట్రిక్ మోటార్లు

వివిధరకముల హెచ్ పి & అప్ పి ఎమ్.

అధికారముపొందిన డీలర్లు

చందూలాల్ టి. పాతిఖ్ ప్రయివేట్ లిమిటెడ్.



సికింద్రాబాద్ – నిజామాబాద్ – వరంగల్

భిన్నవాదులకు కాంగ్రెస్‌అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరతో లిఖిజ్ఞప్తి

చేనేత వస్త్రం, మిల్లు బట్టతో పోటీచేయాలి

పరిశ్రమలోని కార్మికులందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఉద్బోధ

చేనేత సప్తాహం ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్ర 8

మిల్లుబట్టతో పోటీపడి చేనేత వస్త్రాల నాణ్యాన్ని, మన్నికను, డిజైన్‌లను అభివృద్ధి పరిచేందుకొక టార్గెట్‌ను స్థిరపరుచుకోవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ ఉదయం 8 వ అఖిల భారత చేనేతసప్తాహాన్ని ప్రారంభిస్తూ కోరారు

హైదరాబాద్ కేంద్రీయచేనేత సహకార సంఘం ఆవరణలో జరిగిన యీ ఉత్సవ సభకు స్థానిక స్వపరిపాలన, కార్మికశాఖల మంత్రి శ్రీ డి- సంజీవయ్య అధ్యక్షతవహించారు- రాష్ట్రంలోని చేనేత కార్మికులంతా సహకార సంఘాలలోచేరి పరిశ్రమ అభివృద్ధికి సమష్టిగాకృషి చేయండని ఆయనఉద్బోధించారు

కేంద్రసంస్థవద్ద నేడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చేనేతవస్త్రాల సేల్స్ ఎంపోరియంకు కూడా ప్రారంభోత్సవము జరిపారు

కేంద్ర చేనేత సహకార సంఘాధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ స్వాగతోపన్యాసమిస్తూ చేనేత సంఘాలకు సమయంలో పాయపడి అదుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలర్పించారు. సెస్సులిచ్చివారాలభించిన అవకాశాలు చాలవరకు చేనేత కార్మికుల్ని సహకార సంఘాలలో చేరడానికి ప్రోత్సహించాయనీ రాష్ట్రచేనేత పరిశ్రమకు తగినంత ఆర్థిక సహాయం కావించాల్సిందిగా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరాలనీ శ్రీ కొండా లక్ష్మణ్ అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తన ప్రారంభోపన్యాసంలో ప్రభుత్వం ఎల్లవేళలా ఎల్లఅవసరాలకూ సాయంచేస్తూ కూర్చోజాలదనీ చేనేత వస్త్రం నాణ్యతడిజైన్‌లు ప్రజాకర్షకంగా తయారుచేసి సరస ధరలకు అందుబాటైన ధరలకు చేనేతవస్త్రాన్ని అమ్మే కృషి జరగాలనీ కోరారు ఢిల్లీలో జరిగిన "ఇండియా 1959" ప్రదర్శనలో ఆంధ్ర చేనేత వస్త్రాలకు చాలా గిరాకీ లభించినట్లాయన తెలిపారు అన్ని రాష్ట్రాల ఉత్పత్తులకన్న ఆంధ్ర చేనేత వస్త్రాలు ఎక్కువగా ఢిల్లీలో అమ్ముడై వాయవ బెంగాల్‌లోకన్న మన రాష్ట్రంలో అభివృద్ధిపొందిన మగ్గాలసంఖ్య తక్కువగాఉన్నదంటూ ముఖ్యమంత్రి వాటి సంఖ్యతోపాటు ఉత్పత్తినికూడా అధికం చేయాల్సిందిగా కోరారు.

రు 5కు లభించే చీరెలు కొన్ని చేనేత ఎంపోరియంలో ప్రదర్శించారు. మరికొన్నాళ్ళకు రు 3-8-0 కు చీరె అందజేయగలమని చేనేత కార్మికులు ప్రకటిస్తున్నందుకు యీ విధంగా మన్నికైన వస్త్రాలు చవుకధరలకు అందజేసేందుకై కృషి జరుగుతున్నందుకు ముఖ్యమంత్రి అభినందించారు.

మంత్రి శ్రీ డి సంజీవయ్యకూడా అధునాతన అభిరుచులకు అనుగుణంగా చేనేత కార్మికులు తమ కళా నైపుణ్యాన్ని మలచుకోవాలని సలహా ఇచ్చారు.

చేనేత పరిశ్రమ డైరెక్టరు శ్రీ జోసెఫ్ రెడ్డి మరో ఏడు నెలల్లో నగరంలోని పాతగిర్నీలు ఉత్పత్తి ప్రారంభించగలవని ప్రకటించారు వచ్చే నెలలో మంగళగిరిలో కాలెండరింగ్-ఫినిషింగ్ ప్లాంటు స్థాపించబడుతుందనీ చీరాలలో సహకార నూలు మిల్లు స్థాపన ప్రయత్నాలు సాగుతున్నాయనీ ఆయన వెల్లడించారు

ఈ ఉత్సవాల సందర్భంగా ఉదయం అలంకరింపబడిన ఏనుగు, ఒంటెలతో ఊరేగింపు జరిగింది

అమెరికా రాయబారి ఎల్స్‌వర్తు బంకర్ రాక

నగరంలో నాల్గు దినాల మకాం

హైదరాబాద్, ఫిబ్ర 8

అమెరికా రాయబారి ఎల్స్‌వర్తు బంకర్ సతీసమేతంగా ప్రత్యేక విమానంలో మద్రాసునుండి హైదరాబాద్ వచ్చాడు ఆయన యిక్కడ నాలుగు దినాలుంటాడు-

విమానాశ్రయంనుండి వీరు లేక్ వ్యూ గెస్టుహౌస్‌కు వెళ్ళారు నేడు ఎల్స్‌వర్తుబంకర్ ముఖ్యమంత్రిని, ఇతర మంత్రుల్ని కలిశారు రేపాయన అక్కినేని ప్రైవేటు సెక్రటరీ జాన్ ఫ్రాస్ట్ కాలేజిని, రాజేంద్రనగర్ శిక్షణ కేంద్రాల్ని సందర్శిస్తారు ఫిబ్రవరి 9 న రాష్ట్రశాసనసభ్యుల పరిశ్రమల ఛేంబర్ల ఫెడరేషన్ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తారు

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు

కొన్ని సంఖ్యా వివరాలు

దిబ్రూగఢ్, ఫిబ్రవరి 8

ఈసంవత్సరంజనవరినెలఆఖరు వరకు ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కుగల సభ్యత్వం 1447205 దీని అనుబంధ కార్మిక సంస్థల సంఖ్య 1298.

ఇక్కడ ప్రారంభమైన భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ పదవ వార్షిక సభలకు కార్యదర్శి సమర్పించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడించబడినవి బెంగాల్‌లో ఐ ఎన్. టి యు సి సభ్యత్వం అధికంగా కలదు ఈ సంఖ్య 294564 అస్సాంలో 257777 గుజరాత్ 168304 బిహార్ 183863 బొంబాయి 124006 ఇతర ప్రాంతాలలో సభ్యత్వం లభలోపు గలదు

ఇంకా నివేదికలో వెల్లడయిన అంశాలు పరిశ్రమలవారిగా -

తేయాకు తోటలు 822659 చెక్స్ టైల్స్ 310899 రవాణా 192513 గనులు (నాన్ మెటాలిక్) 19631 గనులు (మెటాలిక్) 80459 ఇంజనీరింగ్ 78784 పంచదార 52683 జనపనార 43391 రేవులు 29390 కెమికల్స్ 19283 సిమెంట్ 17490

.....

పాకిస్తానీ కాల్పులు

కరీంగంజ్, ఫిబ్ర 8

భారత భూభాగమగు పశ్చిమ కొండలలోని హర్టాకిచెల్లాపై పాకిస్తాన్ సాయుధ దళాలు కాల్పులు సాగించినవి

"తిరిగి కాంగ్రెసులోకేవచ్చి ఐక్య కృషికి తోడ్పడండి"

పదవీ స్వీకారోత్సవం

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

భారత జాతీయ కాంగ్రెసు నూతన అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ నేడు పదవీ స్వీకారం కావిస్తూ భిన్నవాదులుగా మారి కాంగ్రెసునుండి విడిపోదలిచిన శక్తులన్నింటికి ఒక విజ్ఞప్తిచేసి వారందరినీ కాంగ్రెసులోకేవచ్చి జాతీయ ప్రగతికి సమైక్య కృషి చేయడంలో తోడ్పడాల్సిందిగా కోరింది

ఎ ఐ సి సి- కార్యాలయావరణలో నేడు పదవీ స్వీకారోత్సవం జరిగినప్పుడు శ్రీ యు ఎన్ ఢేబర్ మూలుదండనేసి ఛార్జి అప్పగించారు ఎ ఐ సి సి ఉద్యోగినులు టాగూర్ గీతం పాడారు. శ్రీ ఢేబర్ తాను రాజీనామాఇచ్చి కాంగ్రెసులోకి నవ రక్తాన్ని ఎక్కించాల్సిన ఆవశ్యకతను గూర్చి వెహ్రూకు చెబుతూ వచ్చానని శ్రీమతి ఇందిర కాంగ్రెసు అధ్యక్షురాలు కాగలిగిన వివరాలు తెలిపారు

హోం మంత్రి శ్రీ పంత్ మాట్లాడుతూ శ్రీమతి ఇందిర ఇప్పటి నవయుగంలో విప్లవ సమయంలో జన్మించిందనీ తనపై ఉంచిన బాధ్యతల్ని ఆమె నిర్వహించగలదనీ అన్నారు

శ్రీమతి ఇందిర జవాబిస్తూ తనను కాంగ్రెసు సాధారణ కార్యకర్తగానే చూడవలసిందనీ భారతీయ మహిళలు కేవలం మృదుపదాలు కాదన్న ఒక హిందీ గీతం తనకెంతో నచ్చుతుందనీ నాయకులంతా తనను కాంగ్రెసు అధ్యక్షతకు ఎన్నుకొని స్వయంగా తమ భారాన్ని అధికం చేసుకొన్నారనీ అన్నది

ప్రధాని నెహ్రూ అభినందనలు

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నేడు ప్రధాని నెహ్రూ కాంగ్రెసు నూతనాధ్యక్షురాలు శ్రీమతి ఇందిరను రిటైరైన శ్రీ ఢేబర్‌ను అభినందించారు సంప్రదాయంనుండి నేడు విడివడి, నెహ్రూ జాతీయ అంతర్జాతీయ వ్యవహారాలను గురించి మాట్లాడ నేలేదు మూడో ప్రణాళిక ప్రాధాన్యాన్ని మాత్రం కొంత ప్రస్తావించారు

ఒక సభ్యుడు సూచించినట్లుగా ఇకపై తాను ఉపన్యాసాలు తగ్గించి ఇతరుల అభిప్రాయాల ప్రకటనకు ఎక్కువ అవకాశమిస్తానని శ్రీ నెహ్రూ అన్నారు

శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నికను గురించి ప్రస్తావించి ఇది మంచి నిర్ణయమేననీ నాగపూర్ కాంగ్రెసు తీరానాలెగ్గ అపూర్వమైనదనీ యీఎన్నిక కూడా అపూర్వమై కొత్త వాతావరణాన్ని సృష్టించి సూచించగలదనీ అన్నారు

"ఇందిర బాకూతురైనందుకు గర్విస్తున్నాను ఆమెకు సత్ప్రవర్తన, శక్తిసామర్థ్యాలు, సత్వప్రియత్వంసాధుత్వం అన్నీ ఉన్నాయి బహుశా ఆమె యీ గుణాలను తల్లినుండి పొందిఉంటుంది" అని నెహ్రూ ఆనందబాష్పాలతో రుద్ధమైన కంఠంతో అన్నారు.

సమావేశానికిహాజరైన శ్రీ ఢేబర్, శ్రీమతి ఇందిరా గాంధీలు కూడా ఉచిత ప్రసంగాలుచేసి కృతజ్ఞతలు తెలిపారు

ఇరాక్‌కు 8 మంది కొత్త మంత్రులు

బగ్దాదు, ఫిబ్ర 8

ఆరుగురు మంత్రులు రాజీనామా ఇచ్చినమీదట ఇరాక్ రెవల్యూషనరీ మంత్రివర్గంలో ఎనిమిది మంది కొత్త మంత్రులు నియమింపబడినారు ఈ కొత్త మంత్రుల పేర్లు ఇవి -జనరల్ మహ్మద్ షాఫ్ ఆరోగ్యం, హాషిమ్ జవ్వాద్ విదేశ వ్యవహారాలు బ్రిగేడియర్ మహి యెద్దీన్, అబ్దుల్ హమీద్ విద్య, హుసేన్ జామిల్ సంఘాలు బ్రిగేడియర్ అబ్దుల్ వహాబ్, అమిన్ సాంఘిక వ్యవహారాలు, తలత్ షేబానిఅభివృద్ధి,హుసేన్ తల్బానీ పబ్లిక్ వర్క్సు ఫాద్ ఆరిఫ్ సమాచారాలు

చైనా పారిశ్రామికాభివృద్ధికి రష్యా సాయం

5 వేల మిలియన్ రూబుల్స్‌కై ఒప్పందం

మాస్కో ఫిబ్రవరి 8

చైనా పారిశ్రామికాభివృద్ధికై రష్యా 5 వేల మిలియన్ రూబుల్స్ ఆర్థిక సహాయాన్ని చేస్తున్నది ఈ ఒప్పందంపై సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ సంతకం పెట్టారు చైనాలో వివిధ పరిశ్రమల నిర్మాణానికి ఈ ఒప్పందం క్రింద రష్యా సాంకేతిక నిపుణుల గూడా పంపగలదు-

రష్యాతోమార్చిలో బెర్లిన్ చర్చలు

ఐరోపా సంప్రదింపులు ప్రస్తావించుకొని డల్లెస్ వాషింగ్టన్ ప్రయాణం

బాన్ ఫిబ్ర 8

మొత్తానికి జర్మన్ సమస్యపై యీ ఏడాదిలో రష్యాతో చర్చలు జరగాలన్న అభిప్రాయానికివచ్చి యీవేళ డల్లెస్ బాన్ నుండి వాషింగ్టన్ బయల్దేరి వెళ్ళాడు త్వరలో యీ చర్చలు ప్యారిస్‌లో మార్చిలో జరుగవచ్చుననుకుంటున్నారు ఐరోపా పర్యటనలో డల్లెస్ సంప్రదింపులసారాంశం "రియాయతీ చూపించబడితేనే రియాయతీలకు అంగీకరించడం" అని తేల్చబడింది.

విద్యాస్థాయిపతనానికి నాల్గు హేతువులు

దేశదారిద్ర్యం ఉపాధ్యాయుల్లోనే ప్రతిఫలిస్తున్నదని డా॥ వి. కె. ఆర్. వి. రావు

హైదరాబాద్, ఫిబ్ర 8

దేశ దారిద్ర్యమంతా ఉపాధ్యాయులలోనే ప్రతిఫలిస్తుందనీ పంచవర్ష ప్రణాళికల ద్వారా దేశార్థికాభివృద్ధి సాధించడంతోపాటు ఉపాధ్యాయుల స్థితుల అభివృద్ధి కూడా సాధించాలనీ ఇందుకు ప్రభుత్వం సానుభూతి పూర్వకంగా తోడ్పడివ్వాలనీ ఢిల్లీ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ డా॥ వి-కె-ఆర్-వి-రావు నేడుఅన్నారు

రాష్ట్ర ప్రభుత్వోపాధ్యాయసమ్మేళనం సందర్భంగా జరిగిన "విద్యాస్థాయి" చర్చాగోష్ఠి కాయన అధ్యక్షత వహించారు టీచరుకొక రూపాయి హెచ్చించినా కోట్లకొలది ఖర్చు కాగలంతమంది దేశంలో ఉపాధ్యాయులుగా ఉన్నారనీ, దేశ ఆర్థికస్థోమత పెరిగితేనే వీరిపరిస్థితి బాగుపడుతుందనీ శ్రీ రావు పేర్కొన్నారు వెయ్యి రూపాయల జీతం గరిష్ఠపరిమితిగా ఉంచి పేదవారి ఆదాయాన్ని పెంచాల్సిన తరుణం మరో పదేళ్ళలో రాకపోదని ఆయన ఆశించారు

విద్యాస్థాయి ఈనాడు పతనము కావడానికి కారణాలు (1) టీచర్లు పాఠశాలల మీద వ్యయం తగినంత జరుగక పోవడం, [2] విద్యారంగంలోమితి మీరినప్రయోగాలు [3]విద్యాస్థాయికాక రాజకీయస్థాయికి ప్రాధాన్యమివ్వడం, [4] బోధనా భాషా సమస్య అని డా॥ రావు ఉద్ఘాటించారు

విద్యా రంగంలో ప్రయోగాల్ని 10 సంవత్సరాలపాటు ఆపడం మంచిదనీ చిన్న పట్నాలలోతప్ప జాతీయ స్థాయిని పైలట్ ప్రాజెక్టులు ప్రయోగించరాదనీ ఆయన సూచించారు కులవర్గ విచక్షణ చూపడం టీచర్ల నియామకంలో అధికమవుతున్నందుకు ఆయన విచారాన్ని వెల్లడించారు, విద్యాస్థాయి పడిపోవడానికి టీచర్ల కన్న సమాజం బాధ్యత ఎక్కువఉన్నదని కూడా డా॥ రావు పేర్కొనారు

ఆంధ్ర విద్యాసంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ వి కె గోఖాలే అన్నిరంగాల్లో విద్యాస్థాయి పతనంకాలేదనీ విద్యార్థులకు శాస్త్రీయ పరిజ్ఞానం హెచ్చుతున్నదనీ అన్నారు మాజీ మంత్రి శ్రీ గోపాలరావుఎక్బోటే పరిపాలనా పద్ధతి మారాలనీ వివిధ నిబంధనలను పునఃపరిశీలించాలనీ విద్యాశాఖ ఇన్స్పెక్టర్లపై భారం తగ్గించాలనీ పలు సూచనలు చేశారు

శ్రీయుతులు బావిలాల గోపాల కృష్ణయ్య శాంతి నారాయణరావు, వెంపటి పురుషోత్తం మున్నగువారు కూడా ప్రసంగించారు

డా॥ వి కె ఆర్ వి రావు తన ప్రసంగంలో మాతృభాషద్వారా విద్యాబోధనను అనుసరించనిదే దేశానికి మోక్షం లేదనీ ఆంగ్లభాషవల్ల విద్యారంగంలో వర్గవిచక్షణ ఏర్పడుతున్నదనీ హెచ్చరించారు,

ఇంగ్లీషునే బోధనా భాషగాఉంచాలనే వారితో ఆయన ఏకీభవించక ప్రతివారూ మాతృభాష హిందీ, ఇంగ్లీషుల్ని నేర్చుకోవాల్సిందిగా కోరారు ప్రాంతీయ భాషలలో శాస్త్రీయ పారిభాషిక పదాల్ని నిర్మించుకొని ఇంగ్లీషును వదిలివేయాలని ఆయన కోరారు.

యుద్ధమే నయమా?

పశ్చిమ బెర్లిన్‌నుండి వైదొలిగింపబడేకన్న యుద్ధప్రమాదాన్నే ఎదుర్కోడానికి పశ్చిమ[మిత్ర] రాజ్యాలు సంసిద్ధమైఉన్నట్లు ఇందుకు ప్రత్యాభిప్రాయం ఉన్నట్లు అమెరికా స్టేట్ సెక్రటరీ జాన్ ఫాస్టర్ డల్లెస్ యీ మధ్య విదేశ వ్యవహారాల కమిటి ప్రతినిధుల రహస్యసభలో ప్రకటించాడని తెలిసింది

మిలిటరీదృష్ట్యా ఆలోచిస్తే బెర్లిన్ సమస్య పరిస్థితి క్విమోయ్ – మట్సూ దీవుల సమస్యకన్న ప్రమాదకరమైందని డల్లెస్ తెలిపాడు-

రష్యా తన ఆర్థిక, పారిశ్రామిక, సైనికస్థోమత అభివృద్ధిఅవుతున్నందున తన విధానాలలో మరింత నిక్కచ్చితనాన్ని మొండిపట్టుదలను చూపుకున్నదని డల్లెస్ అభిప్రాయం వెల్లడించాడు జర్మనీనిగూర్చి అమెరికావిధానంలో ఏ మాత్రం మార్పురాలేదనీ పశ్చిమజర్మనీసంపూర్ణ గౌరవంలేనిదే మిత్రరాజ్యాలు ఏమీ నిర్ణయించవనీ కూడా డల్లెస్ తెలిపాడు 1955 లో శిఖరాగ్ర సమావేశముందు స్వేచ్ఛాపూర్వక ఎన్నికల ద్వారానే జర్మనీ పునరేకీకరణ జరగాలని కుదిరిన ఒప్పందం పక్కారమే అమెరికా నడుస్తున్నట్లు డల్లెస్ అన్నాడు.

కనీసవేతనాలసంఘంచే ప్రశ్నావళి విడుదల

హైదరాబాద్, ఫిబ్ర 8

బియ్యంమిల్లులు, పిండిమరలు మొదలగు వాటిలో పనిచేసే కార్మికుల కనీస వేతనాలను సవరించటానికి ప్రభుత్వం నియమించిన కనీస వేతనాల సంఘంవారు అచ్చువేసినప్రశ్నావళిపత్రం జారీచేశారు- అన్ని కార్మిక సంఘాలకూయిదింపబడింది 20-2-59 లోగా హైదరాబాద్ పద్దార్ టాకీసు వద్దగల ఫ్యాక్టరీల ఇన్స్పెక్టర్ కార్యాలయంలోగల ఫ్యాక్టరీల చీఫ్ ఇన్స్పెక్టర్ చెన్నికల్ అసిస్టెంటుకు సమాధాన పత్రాలు అందునట్లుపంపవలెను-

విజయవాడ వరంగల్లు నిజామాబాద్, కాకినాడ తెనాలి, భీమవరం, హైదరాబాద్ నగరములలో పర్యటించాలని సంఘంవారు నిశ్చయించారు,

.....

చాదర్‌ఘాట్ మండల కాంగ్రెస్ వాదుల సస్పెన్షన్

మున్సిపల్ ఉపఎన్నికలో

కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసినందుకు

హైదరాబాద్, ఫిబ్ర 8

ఈమధ్య జరిగిన మున్సిపల్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసినందుకుగాను చాదర్‌ఘాట్ మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు డి దానయ్య కార్యదర్శి పి రాములు, కోశాధికారి ఎమ్ సత్యనారాయణ సభ్యులు దేవయ్య పి నరసింగరావు గారలు కాంగ్రెస్‌నుండి బహిష్కరింపబడినారు.

ఫిబ్రవరి 2 వ తేదీన శ్రీ నరసింగ ప్రసాద్ జైస్వాల్ అధ్యక్షతన జరిగిన హైదరాబాద్‌నగర కాంగ్రెస్ కమిటి కార్యవర్గం ఈ నిర్ణయాన్ని తీసుకొన్నది కొలుత కార్యవర్గం ఈవిషయపై పరిశీలనకు నియమింపబడినవిచారణ సంఘం రిపోర్టును పరిశీలించినది విచారణ సంఘంలో ధరణిధర్ సాంఘి, ముస్తఫాయార్ ఖాన్ కలరు వీరిలో పస్కరణ కాలపరిమితి రెండుసంవత్సరాలు

ప్రజా సహకారంతోనే కళాభివృద్ధిసాధ్యం

నెల దినాల సంగీత నృత్య, నాటకోత్సవాల బహుమతి ప్రదానోత్సవంలో ముఖ్యమంత్రి ఉద్బోధ

(మా విలేఖరి)

హైదరాబాద్, ఫిబ్ర 8

రాజధానినగరంలో ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన నాటకశాల నిర్మాణాన్ని త్వరలో పూర్తి కావించాల్సిందిగా గత రాత్రి ఆంధ్ర నాటక కళా పరిషత్తు నాటక-నాటిక పోటీల బహుమతి ప్రదానోత్సవ సందర్భంగా రాష్ట్ర సంగీత నృత్య నాటకోత్సవాల నివేదిక సమర్పిస్తూ రాష్ట్ర నాట్య సంఘం కార్యదర్శి శ్రీ ఎం. ఆనందం అభ్యర్థించారు

జనవరి 2 న ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిచే ప్రారంభించబడిన రాష్ట్ర సంగీత నృత్య నాటకోత్సవాల బహుమతి ప్రదానోత్సవం గత రాత్రి ముఖ్యమంత్రి సతి శ్రీమతి నాగరత్నమ్మ జరిపారు ఇంతటితో ఉత్సవాలు ముగిశాయి ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ వారి బహుమతులు ఆయా నాటక సమాజాల వారికి నటీనటులకు అందజేయబడ్డాయి. ఈ ఉత్సవాల నిర్వహణకై జరిగిన కృషి విశేషాలను గురించి గత 80 సంవత్సరాలుగా స్వచ్ఛందంగా నిర్వహించబడుతున్న ఆంధ్ర నాటక కళా పరిషత్తును గురించి శ్రీ యెర్రోజు మాధవాచార్యులు, శ్రీ పసల సూర్యచంద్రరావు రాష్ట్రనాట్య సంఘాధ్యక్షుడు శ్రీ మర్రి చెన్నారెడ్డి శ్రీ ఎం ఆర్. అప్పారావు వివరించారు

బహుమతి ప్రదానోత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు సంగీత నృత్య నాటకోత్సవాల నివేదికను శ్రీ మామిడిపూడి ఆనందం సమర్పించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ నాటక కళాభివృద్ధికి ప్రభుత్వంనుండి లభించే సహాయం మాత్రమేకాక ప్రజలనుండి కూడా తగినంత ఆదరాభిమానాలు ధన సహాయం చేకూరాలని అన్నారు

బహుమతుల వివరాలు

రాష్ట్రంలోని నాల్గు ప్రత్యేక సంస్థలు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఆంధ్ర నాటక కళా పరిషత్తు అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన సంఘం, ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘాలు సంయుక్తంగా సంగీత నృత్యనాటకోత్సవాలు నిర్వహించడం ఒక విశేషం ఈ ఉత్సవాలలో జరిగిన తెలుగు నాటక నాటికల పోటీల ఫలితాలు యీ దిగువ విధంగా ఉన్నాయి

నాటకాలు తన్నీత్ జాగ్రత్త (ప్రథమ- రు 5 0, రచన కె-గంగాధరరావు), భవ బంధాలు (ద్వితీయ-

(4 వ పేజీ చూడుడు)

ప్రజలపై పన్నులభారం

అధికంగాఉన్నా కొన్నాళ్ళపరకు భరించాలని ముఖ్యమంత్రి

హైదరాబాద్, ఫిబ్రవరి 8

డోర్నాల్‌లో జరిగిన మర్కాపూర్ తాలూకా రైతుసభలందు ముఖ్యమంత్రి ఎన్ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ ప్రజలపై పన్నుల భారం అధికంగా ఉన్నదని ప్రభుత్వం ఎరుగునని కాని ఈ భారం తప్పనిసరి కావున అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం వారు దీనిని భరించాల్సి ఉంటుందని వివరించారు

మూడు సంవత్సరాల తర్వాత పన్నుల భారాన్ని తగ్గించు విషయమై ఆలోచించుకొనవచ్చునని ముఖ్యమంత్రి సూచించారు మన రాష్ట్రం ఆహార విషయంలో మిగులు ప్రాంతమే అదే విధంగా పారిశ్రామికంగా గూడా అగ్రగామిఅవ్వాన్ని వహించాలి శ్రీ పైలంపల్లి విద్యుచ్ఛక్తి ఉత్పత్తికై ప్రభుత్వంఅమలు పరచనున్న స్కీము పారిశ్రామికాభివృద్ధికి దోహదాన్ని ఇవ్వగలదు

ఖరీఫ్‌పంట హెచ్చింపుకై ప్రచారం

రాష్ట్ర వ్యవసాయ మంత్రుల నిర్ణయం

న్యూఢిల్లీ ఫిబ్ర 8

రాష్ట్ర వ్యవసాయ మంత్రులు రెండు రోజులపాటు ఇక్కడ సమావేశమై వచ్చే ఖరీఫ్‌పంట కాలంలో అధికాహారోత్పత్తికై దేశవ్యాప్తంగాఉద్యమాన్ని ప్రారంభించుటకు నిర్ణయించారు వ్యవసాయ నిర్వహణ కమిటి నివేదికనుగూడా అంగీకరించారు అఖిల భారత వ్యవసాయ సర్విసు ఏర్పాటు ప్రతిపాదనగూర్చి ఎట్టి నిర్ణయం తీసుకోనబడలేదు వ్యవసాయదారులు పండించే పంటకు సరసమైన ధర లభించేట్టు చూడాలనిగూడా రాష్ట్ర వ్యవసాయ మంత్రులు అభిప్రాయపడినారు

బాలలచిత్రకళ

రోటరీక్లబ్ ఏర్పరచిన కార్యక్రమం

హైదరాబాద్, ఫిబ్ర 8

హైదరాబాద్ రోటరీక్లబ్ ఏర్పాటు చేసిన బాలల చిత్రకళోత్సవానికి ముఖ్యమంత్రి సంజీవరెడ్డి నేడు ప్రారంభోత్సవం చేశారు- దాదాపు 15 వందల పిల్లలు 8 నుండి 12 సంవత్సరాల లోపు వారు వైనీస్ గార్డెన్‌లో ఈఉదయము కూర్చొని మూడుగంటలసేపుబొమ్మలు దించారు- ఇందులోని మంచి చిత్రాలకు బహుమతులు ఇవ్వబడగలవు

హైద్రాబాదులో యంత్రపు పనిముట్ల ఫ్యాక్టరీ

నిర్మాణానికి 15లక్షల డాలర్ల పెట్టుబడి

వాషింగ్టన్, ఫిబ్ర 8

హైదరాబాదులో యంత్ర పరికరాల ఉత్పత్తిచేసే రిపబ్లిక్ ఫోర్ కంపెనీ లిమిటెడ్‌కు 15 లక్షల డాలర్ల పెట్టుబడి లభించగలదు అంతర్జాతీయ ఆర్థిక కార్పొరేషన్ ఈకంపెనీకి పెట్టుబడిపెట్టుటకు అంగీకరించినది

అంతర్జాతీయ ఆర్థిక కార్పొరేషన్ ప్రపంచ బ్యాంకుకు అనుబంధ సంస్థ ఇది కేవలం పెట్టుబడి సంస్థగా పనిచేస్తున్నది ప్రభుత్వ గ్యారంటీ లేకనే ప్రయివేటువర్గాలలో తన వ్యాపారాన్ని కుదుర్చుకొంటుంది దీనిమూలధనం 99664 వేలు ఈ డబ్బులో 57 దేశాల వాటాలున్నాయి- ఇందు భారతదేశం వాటా 4481 వేలు- 1957లో రిజిస్టరయిన రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీకి నవాబ్ జైనియార్ జంగ్ ఛెయిర్‌మన్

.....

సంజీవి సాగర్‌కు శ్రీ జె విశంకు స్థాపన

హైదరాబాద్, ఫిబ్ర 8

కర్నూలు జిల్లా గిద్దలూర్ తాలూకా సంజీవిరావుపేట సమీపంలో సంజీవిసాగరం అనే చెర్వుకు రాష్ట్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి జె వి నరసింగరావు శంకుస్థాపన చేశారు ఈనెల 13వతేదీన ఈ వేడుక ఎ పి సి సి అధ్యక్షులు పి రంగారెడ్డిగారి అధ్యక్షతన జరిగినది ఈచెర్వు నిర్మాణానికి రు 16 93 లాగలదు

పస్తునుండి ఆహారధాన్యాల మినహాయింపు

హైదరాబాద్, ఫిబ్ర 8

1884 సం పు మద్రాసు రెవిన్యూ కనకరీ చట్టం ప్రకారం భూమిశిస్తు రాబట్టుటకోదానికి వస్తువులను జప్తుచేయునప్పుడు, యజమానికీఅతనికుటుంబానికి 15 రోజులవరకు సరిపడే ఆహారధాన్యాలను మినహాయించి మిగిలిన వాటినే జప్తుచేయాలని ప్రభుత్వం ఆదేశించింది-

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము

హైద్రాబాద్.

నేడు స్త్రీల రోజు

ప్రదర్శనమునకు స్త్రీలకు మాత్రమే ప్రవేశము గలదు

నూలు సమస్య-రకాల కేటాయింపు

శ్రీరాపర్తి జగన్నాథరావు
అధ్యక్షుడు, విశాఖ జిల్లా చేనేత కాంగ్రెస్

చేనేత సమస్యలలో నూలు సమస్య చాల ప్రధానమైనది చాలచిక్కులతో కూడుకున్నది కూడాను వస్త్ర పరిశ్రమను పడుకు పరిశ్రమ, నేత పరిశ్రమ అను రెండు భాగాలుగా విభజించవచ్చు మానవ జీవితంలో అవిరియంత్రాలు ప్రవేశించకముందు ఆ రెండు భాగాలూ కుటీర పరిశ్రమగానే సాగుతూవుండేవి అంగ్లాండునుంచి మిల్లు నూలు దిగుమతి అరంభంకావడంతో భారతచేనేత పరిశ్రమ ఒక పెద్ద మార్పుకు లోనై జరిగింది క్రమంగా భారతదేశంలో కూడ నూలు మిల్లులు ఏర్పడటం, యీ మార్పును తీవ్రతరం చేసింది నానాటికీ పడకు పరిశ్రమ క్షీణించి పోగా చేనేత పారిశ్రామికులు క్రమశః మిల్లు నూలుపై ఆధారపడసాగారు అలే మిల్లులు కూడవస్త్రోత్పత్తికి పూనుకొనుచున్న పిమ్మటగాని యీ మార్పులోని దుష్ఫలితం బయట్పడలేదు. ఈ వైపు తనకు పునాదియైన పడుకుపరిశ్రమ చితికిపోవటం, ఆ వైపు తనకు ముడి నరుకు అందినున్న మిల్లులే న్యాయంగా తనవృత్తిని చేపట్టి తనకు పోటీగా నిల్వటంవల్ల చేనేత పారిశ్రామికుడు ఉభయ భ్రష్టుడయినాడు. ఇదికాలపురుమదు సంఘటించిన విచిత్ర సన్నివేశాల్లో ఒకటి యంత్రాలవల్లమానవ సమాజానికి కలిగే నష్టం చేనేత పరిశ్రమద్వారా ద్యోతకమైనంత విస్పష్టముగా మరే జీవిత రంగంలోనూ బయటపడలేదు ఈ రంగంలో అనతి కాలంలోనే భ్రాంతి తెరమరుగులన్నీ తొలగిపోయి మానవుడూ యంత్రమూ ఎదురెదురుగా నిల్చారు

ఐతే మిల్లులు తమకు కావలసిన నూలును తామే తయారు చేసుకొని వాటిని బట్టలుగా తయారుచేసి చౌకగా ప్రజలకు అందించగలుగుతున్నవి చేనేత పారిశ్రామికుడు తనకు కావలసిన నూలుకై తన శత్రువుపై ఆధారపడటమేకాక మార్కెట్టులో తన బట్టలు విడుదల చేసుకోవడంకోసం వెళ్ళినరికి, చౌకగా అమ్ముతున్న మిల్లు బట్టల పోటిని ఎదుర్కొనవలసివచ్చింది ఈ రెండు సమస్యలతోపాటు ప్రజల కొనుగోలు శక్తి క్షీణించటం మరొక సమస్యగా తయారైనది ఇప్పుడు చేనేత పారిశ్రామికుడు మూడు విధాల దురదృష్టానికి లోనైనాడు కాలం గడిచే కొద్దీ యీ దురదృష్టాల తీవ్రేవేగ తీవ్ర రూపందాలుస్తూ, చేనేత పారిశ్రామికుని జీవచ్ఛవాన్ని చేసింది ఈ పరదలో దాదాపు ఒక శతాబ్ది కాలము కొట్టుకపోయి ప్రాణావశిష్టుడై మిగిలి వున్నాడు చేనేత పారిశ్రామికుడు ఇప్పుడితన్ని సముద్ధరించాలంటే త్రివిధమైన యీ విపత్తులను మూలంతోనే నివారించవలసి వుంటుంది

మొదటిదైన నూలు సమస్యను తీసుకుందాం భాల్లుల్లో ఒక భాగములో తయారైన నూలు మరొక భాగంలో బట్టగా మారుతున్నది అదే చేనేత పారిశ్రామికునికి అందేటప్పటికి. చిలువలు పాయ్యటం, కట్టలు కట్టటం, బేళ్ళు కట్టటం, రవాణా అన్యారెన్సు, వర్తకుల లాభాలు మొదలైన ఖర్చులన్నీ చేరి, నూటికి 25 రూపాయిలు అదనంగా ధర పెరుగుతున్నది. చేనేత పారిశ్రామికుడు తాను చెమటోడ్చి నేసిన వస్త్రాలను ఏదో ఒక విధంగా విడుదల చేసుకొని బ్రతుకక తప్పదు; కనుక యీ నూలు ధరల తేడాకు తన మజూరీలో కొంత భాగాన్ని బలిపెట్టి, వచ్చినదానితోనే గంజి త్రాగుతున్నాడు. ఈ విషాద పరిస్థితిని నివారించి, చేనేత పారిశ్రామికుడు కూడ తోటి మానవుల వలె బ్రతకవలెనంటే, నూలు ధరల వ్యత్యాసాన్ని ఏదో ఒక విధంగా తద్దుపరచవలసివున్నది ఇందుకు మిల్లులు ఉపయోగిస్తున్న నూలుపై ఎక్సైజు సుంకాన్ని విధించవలసిందిగాను, ఆ సుంకాన్ని చేనేత పారిశ్రామికుడు ఉపయోగించే నూలుపై ముదరాయివ్వవలసినదిగానూ 20 సంవత్సరాలుగా చేనేత కాంగ్రెస్ ఆందోళన చేస్తున్నది దీనితోపాటు చేనేత పారిశ్రామికులే సహకార ప్రాతిపదికపై నూలు మిల్లులు ఏర్పాటు చేసుకుంటే యీ సమస్య మరొక విధంగా పరిష్కారం కాగలదేమోనన్న భావం కూడ పొడచూపింది యీ భావంతోనే గుంతకల్లులో చేనేత వారి సహకార నూలు మిల్లు నెలకొల్పటం జరిగింది ఐతే యీ ప్రయత్నం ధరల తేడా నివారణ విషయంలో అట్టే తోడ్పడబోలదని దీనివల్ల కలిగే ప్రయోజనం షరొకవిధంగా వుండగలదని ఆచరణలో తేలింది ఏమిటంటే. మిల్లు యజమానులు నూలు సరఫరా విషయంలో చేనేత పారిశ్రామికులను అనేక చిక్కులకు లోనుచేస్తున్నారు చేనేత వస్త్రాలు సులభంగా విడుదల కాగలగిరాకి రోజుల్లో కావలసిన నెంబర్లనూలు సరఫరాచేయకుండ చేనేత వస్త్రాలు విడుదలకాని మందపు రోజులలో నూలు కొల్లలుగా విడుదలచేసి చేనేతవారు నూలు తీసుకోవటంలేదని నిందమోపుతున్నారు పైగా గిరాకి రోజుల్లోనే నూలు ధరలు పెంచటం జరుగుచున్నది నూలు ధరలకు ప్రత్తిధరలకు ఎలాటి సమన్వయం కనిపించటంలేదు చేనేతపారిశ్రామికులే న్యాయంగా నూలుమిల్లు లేర్పాటు చేసుకున్నప్పుడు నూలు సరఫరా విషయంలో యీ ఎగుడు దిగుడులు అన్నీ సమసిపోగలవేకాని ధరల తేడా నివారించటం అసంభవం ఎందుచేతనంటే సహకార నూలు మిల్లుకైనా చిలవలుపోయటం, కట్టలు కట్టటం, బేళ్ళు కట్టటం, రవాణాయిన్సూరెన్సు మొదలైన ఖర్చులు తప్పటంలేదు యీ కారణంచేత చేనేత పరిశ్రమ కేంద్రాలలో చిన్నచిన్న పడుకు యంత్రాలు చేనేత పరిశ్రమకు అనుబంధ కుటీర పరిశ్రమగా నెలకొల్పగలిగినట్లయితే యీ సమస్య చాలవరకు తీరిపోగలదని విజ్ఞులు అభిప్రాయపడుతున్నారు పంచవర్ష ప్రణాళికలద్వింద పూరూరావిద్యుచ్ఛక్తి విస్తరించటం యీ ఆలోచనకుదోహదమయినది

ప్రస్తుతం మంగళగిరిలోని చేనేత అభివృద్ధి కేంద్రంలో ఒక చిన్న పడుకు యంత్రంపై పరిశోధనలు సాగుచున్నవి భారతప్రభుత్వంకూడ ఒక చిన్న పడుకు యంత్రాన్ని ప్రవేశపెట్టటానికి ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది ఇది శుభప్రదమైన సూచనయేనని చెప్పవచ్చు ఈ పరిశోధనలు జయప్రదమై చేనేత పరిశ్రమకు ప్రధానమైన సమస్యయైన యీ నూలు ధరల తేడాను నివారించకల్గుతుందని చేనేత పారిశ్రామికులు ఆశపెట్టుకొనివున్నారు

మరొక వైపు ఖద్దరు పరిశ్రమ రంగమునుండి అంబరు చరఖా వుద్భవించటము మేలే అయింది పల్లెపట్టుల ప్రజలకు పని కల్పించే వుద్దేశ్యంతో భారతప్రభుత్వం అంబర్ చరఖాను విరివిగా వ్యాప్తిలోకి తెస్తున్నది మామూలు చరఖాకంటే అంబరు చరఖా నాల్గయిదు రెట్లు అధికంగా నూలు వుత్పత్తి చేస్తుంది ఈ విధముగా తయారైన నూలు కూడా ఖద్దరుగానే పరిగణించబడుతూ వుంది అంబరు నూలు, చేతి పడుకు నూలుకు అతి సన్నిహితంగావుంది పడుకు నూలు, అంబరు నూలు నేసేవారుకూడ చేనేత పారిశ్రామికులే కనుక, నూలు సరఫరా క్లిష్టత అంబరు నూలు వుత్పత్తి మేతకు నడలిన మాట నిజమే ఐతే అంబరు నూలు వల్ల మిల్లు నూలు సరఫరా సమస్య తీరటం అసంభవం అది పడుకు నూలు స్థానాన్ని ఆక్రమించగలదేకాని, మిల్లు నూలు స్థానాన్ని ఆక్రమించలేదు దేశంలో నానాటికి జనాభా పెరుగుతూ పెరుగుతున్న జనానికి వృత్తి కల్పన పెద్ద సమస్యగా తయారౌతున్న యీ రోజుల్లో, చేనేత పరిశ్రమను మించిన సాధన దేశంలో మరొకటి లేదు ఈ సత్యమును ప్రజానాయకులు, ప్రభుత్వమూ గుర్తించేవున్నారు

బట్టల మిల్లులుకూడ చేనేత పరిశ్రమకందుతున్న నూలుధరలతేడాను నివారించటంతోపాటు మార్కెట్టులో చేనేత వస్త్రాలకు మిల్లువస్త్రాలపోటిని నివారించటం రెండవప్రధాన సమస్య నూలు ధరల తేడా నివారించినప్పటికి యంత్రానికి మానవునికి తేడావుండనే వున్నది చేనేత పారిశ్రామికుని క్షేమమేకాక దేశసౌభాగ్యము, మానవత్వ గౌరవము యీ సమస్యలో యిమిడివున్నాయి నూలు ధరల తేడాను నివారించిన తదుపరి యంత్రానికి మానవునికి పోటి పెట్టి నిలిపినట్లయితే కడకు మానవుడు పరాజితుడు కావటం తథ్యం చేనేత పారిశ్రామికుని పరాజయమంటే దేశములో రెండుకోట్లమందికి జీవనాధారముగావున్న ఒక పెద్ద జాతీయపరిశ్రమ పడిపోవటమే ఇది దేశంలో నిరుద్యోగం విలయతాండవం చేయటానికి దారిస్తుంది చేనేత పరిశ్రమ నిలిచి వున్నట్లయితే అందులో వున్నవారికే కాకుండ పని కల్పించగలుగుతుంది తూర్పు పాకిస్థానునుంచి వస్తున్న వేలకొలది నిర్వాసితులకు పునరావాసం కల్పించే కృషిలో ఒకచేనేత పరిశ్రమ మాత్రమే ప్రధానస్థానం ఆక్రమిస్తున్నదనే మాట మనం మరచిపోకూడదు ఇటీవల మద్యనిషేధంవల్ల వృత్తులు పోయి కల్లుగీత పనివారు ఉభయ గోదావరి జిల్లాలలో దాదాపు 10 వేల మందిని యీ పరిశ్రమ ఆదరించిన సంగతి అందరకూ తెలిసినదే చేనేత తల్లి అంకము దీనులకు అనాదులకు శరణాలయము ఈ కారణముచేత చేనేత వస్త్రాలకు మార్కెటులో మిల్లు వస్త్రాల పోటి నివారించటం మన విధ్యుక్త ధర్మం

గడచిన 20 ఏండ్లుగా చేనేత కాంగ్రెస్ యిందుకు ఆందోళన సాగిస్తూ వచ్చింది చీరలు, ధోవతులు వుత్పత్తిలో చేనేత పరిశ్రమకు సహజమైన విశిష్ట స్థానంవుంది చీరలకు కావలసిన దళ రకాల రంగులూ డిజైనులూ మిల్లులకు సులభ సాధ్యంకాదు మిల్లులలో భారీఎత్తున ఒకే తరహా ఉత్పత్తికి అవకాశం వున్నట్లు కొద్ది ఎత్తున అనేక రకాల ఉత్పత్తిచేసే అవకాశంలేదు. పైగా, వినియోగదారులకు, మిల్లుల ఉత్పత్తికి సన్నిహిత సంబంధంలేదు తమ పూహమీద జీవిత రీతులమీద ఆధారపడి మిల్లులు వస్త్రోత్పత్తిని చేస్తాయి చేనేత పరిశ్రమ దేశం అంతటా గ్రామ గ్రామాన వ్యాపించి వుండటంచేత వినియోగదారులమధ్య వుండి ఉత్పత్తి సాగించటంచేత వ్యక్తిగతమైన అభిరుచులు ఎప్పటికప్పుడు తెలుసు కోవటానికి తదనుగుణంగా వస్త్రోత్పత్తిని చేయటానికి చేనేత పరిశ్రమకు సహజంగా అవకాశం వుంది. వున్నవాటిలో తనకు నచ్చింది ఎన్నుకోవటమనేది మిల్లుల ఉత్పత్తిలో వున్న పద్ధతి తనకు కావలసినదేదో దాన్ని తయారు చేయించుకోవటం అనేది చేనేత పరిశ్రమలోవున్న పద్ధతి వస్త్ర ధారణకూ, మనుష్య మానసిక పరివృత్తికి సన్నిహిత సంబంధంవుంది ఘ్రాణవుని ఆశలూ, ఆశయాలూ జీవిత దృక్పథం వస్త్రధారణ రీతిలో ద్యోతకమవుతుంది వస్త్రధారణ కేవలం నగ్నతను కప్పివుచ్చటానికేకాక సౌందర్యాన్ని పోషించటానికి కూడ మానవుడు కోరుతున్నాడు మానవ హృదయాంతర్గతమైన యీభావాన్ని సఫలం చేయటానికి చేనేత పరిశ్రమకు సహజ సౌలభ్యంవుంది దీనికి తోడు మానవ సమాజంలో అనేకప్రాంతాలు అచారాలు వున్నవి భారతదేశంలో ముఖ్యంగా ఆంధ్రదేశంలో పండుగలలో శుభకార్యాలలో నూతన వస్త్ర ధారణం రక రకాల పద్ధతుల్లో ఆచారంలో వుంది అందుచేత ఆంధ్రదేశంలో చేనేత వస్త్రాలకు, ప్రజల ఆచార వ్యవహారాలకూ దగ్గర సంబంధం వుంది ఒకామెకు ఒక రంగు నచ్చినట్లు మరొకామెకు నచ్చదు అలాగే ఒక డిజైను ఒకరికి నచ్చితే మరొక డిజైను మరొకరికి నచ్చుతుంది ఒకరికి ఒక రకం పొడవు ఒకరకం వెడల్పూ కావాలి మరొకరికి మరొక రకం కావాలి వస్త్ర ధారణలో వ్యక్తిత్వాన్ని ద్యోతకంచేసేతత్వాన్ని చేనేత పరిశ్రమ పోషిస్తుంది. చీరలే కాక ధోవతుల విషయంలో కూడ యీ పరిస్థితి యథార్థంగా కనుపిస్తుంది ఎందుచేతనంటే ధోవతులు కూడ రకరకాల వెడల్పులోను రక రకాల పొడవులోనూ వుంటాయి అంచులూ కమ్ములూ అనేక రకాల్లో వుంటాయి

చీరలూ ధోవతులు మన జాతీయ వేషంలో ముఖ్య భాగంగా వున్నాయి కలకాలంగా వీటి విషయంలో చేనేత పరిశ్రమ ఒక విశిష్టతను చేకూర్చుకుంది నాగరికతతోపాటు వచ్చిన యితర వేషాలకు సంబంధించిన వస్త్రాలు కూడ చేనేత పరిశ్రమ నిపుణతతో తయారుచేయగలదనటంలో సందేహంలేదు ఐనా సంప్రదాయంగా వస్తున్న యీ రెండు రకాలూ చీరలూ ధోవతులు, ఉత్పత్తిని యావత్తూ చేనేత పరిశ్రమకు కేటాయించి వాటిని మిల్లులు వుత్పత్తి చేయకుండ నిషేధించినట్లయితే యీ రెండు రకాల వస్త్రాల ఎడుదల విషయంలో చేనేతకు మిల్లు పోటిని నివారించినట్లవుతుంది అప్పుడు చేనేత పరిశ్రమకు కొంతలో కొంత రక్షణ ఏర్పడుతుంది చేనేత పరిశ్రమను రక్షించటానికి యింతకంటె మంచి మార్గం కనిపించటంలేదు- దేశానికి కావలసిన వస్త్రాలలో మూడింట రెండు వంతులు తయారు చేస్తున్న బట్టల మిల్లుల పునికిని యీ ప్రతిపాదన అంగీకరిస్తూనే వున్నది ఐతే, యంత్రం పోటికి మానవుడు బలికాకుండ నివారించే పద్ధతి యిందులో సూచించబడింది

చేనేత పరిశ్రమకు చీరలూ, ధోవతులూ వుత్పత్తిని యావత్తూ కేటాయించవలసిందని 1938 సంవత్సరంలో చేనేత కాంగ్రెసు కోరింది. 1941 సంవత్సరంలో భారత ప్రభుత్వము నియమించిన విషయ సేకరణ సంఘం యీ ప్రతిపాదనను అంగీకరించింది 1949 సం॥ లో చేనేత స్థాయీ సంఘం దీనినే అంగీకరించి ప్రభుత్వానికి సిఫార్సు చేసింది 1950 సంవత్సరంలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుల సంయుక్త సమావేశం, భారత ప్రధాని అధ్యక్షతను జరిగినప్పుడు చేనేత పరిశ్రమ తయారు చేసే వస్త్రాలలో మూడింట రెండు వంతులకు మిల్లుల పోటి వుండరాదని తీర్మానించటం జరిగింది ఆ సంవత్సరంలోనే బట్టల మిల్లుల ప్రతినిధుల సమావేశము భారత టెక్స్‌టయిల్ కమిషనర్ అధ్యక్షతన జరిగినది ఆ సమావేశములో చేనేతకు కొన్ని తరాల వస్త్రోత్పత్తిని ప్రత్యేకంగా కేటాయించాలనేది సూత్రప్రాయంగా అంగీకరించారు. ఆ సంవత్సరంలో భారత ప్రభుత్వం కొన్ని రకాల వస్త్రోత్పత్తిని చేనేత పరిశ్రమకు కేటాయిస్తూ వుత్తర్వులను జారీ చేసింది ఈ వుత్తర్వుకింద కేటాయించబడిన రకాలన్నీ చాల స్వల్పమైనవి వీటివల్ల చేనేత పరిశ్రమకు ఏ మాత్రం ప్రయోజనము కలుగలేదు అందుచేత చీరలు, ధోవతులూ మొత్తం కేటాయించాలనే విధానం దేశంలో బయలు దేరింది ఆ కాలంలో చేనేత పరిశ్రమ విపరీతమైన మాంద్యానికిలోనై చేనేత పారిశ్రామికులు నానాయాతనలపడుతూ వున్నారు ఈ దుర్భర పరిస్థితులు ఈ నినాదానికి బలమిచ్చాయి భారత దేశంలో మద్రాసు శాసనసభ, చేనేతకు చీరలూ, ధోవతులవుత్పత్తిని యావత్తు కేటాయించాలని తీర్మానించి తన అగ్రగామిత్వాన్ని చాటింది వెనువెంటనే అప్పటి హయిదరాబాద్ శాసనసభ బొంబాయి, బీహారు శాసనసభలు తీర్మానించినవి ఈ ఒత్తిడివల్ల భారత ప్రభుత్వం యీ సమస్యను పునరాలోచనచేసింది 1952-53 సంవత్సరంలో మిల్లులు తయారుచేసిన ధోవతులలో నూటికి 60 వంతులుమాత్రం యికముందు మిల్లులు తయారుచేయాలని భారత ప్రభుత్వం వుత్తర్వులు జారీచేసింది ఈ 60 శాతి మిల్లు ధోవతుల వుత్పత్తియే యించుమించుగా దేశావసరాలకు సరిపడి వుండటంచేత యీ రెండవ కేటాయింపువల్లకూడ చేనేత పరిశ్రమకు ఎలాటి ప్రయోజనం కలుగలేదు చీరెలు, ధోవతులూ వుత్పత్తిని పూర్తిగా కేటాయిస్తేనేతప్ప చేనేత పరిశ్రమకు కొంత మేరకైనా రక్షణ ఏర్పడదనే సంగతి భారత ప్రభుత్వంప్రయత్నించిన యీరెండు కేటాయింపులూధృవపడచినవి చేనేత పారిశ్రామికులుకూడ యిందుకోసం అనవరతం కృషి చేస్తూనేవున్నారు ఇంతవరకు జరిగిన మేలంతా తుడిచిపెట్టుకుపోవడమేగాక మొదటి కేటాయింపు చేచ్చే ప్రమాదం ఉంది

చేనేత పరిశ్రమ భవిష్యత్తు

శ్రీ మాచాని సోమప్ప
(అధ్యక్షుడు, అఖిల భారత చేనేత విక్రయసహకార సంఘం)

అతి ప్రాచీన కాలంనుండి 19 వ శతాబ్ది ఆరంభం వరకు చేనేత పరిశ్రమకు భారత దేశంలో బహు ఉచ్ఛ దశలో ఉంది అంతేకాదు ప్రపంచ వస్త్ర వ్యాపారంలోనే దానికి అగ్రస్థానంగా ఉండేది చేనేత పరిశ్రమకు దేశానికి కావలసిన వస్త్రాన్ని ఉత్పత్తి చేయడమేకాక, విదేశాలకుకూడా బట్టలను ఎగుమతి చేసి దేశాన్ని సౌభాగ్యవంతము చేసింది నిజానికి భారతదేశం నుంచి విదేశాలకు ఎగుమతి అయిన మొదటి పరుకు చేనేత వస్త్రాలేనని కూడా చెప్పవచ్చును

స్వదేశంలోను, విదేశాలలో ఇప్పుడు మిల్లులు ప్రారంభమవడంతో చేనేత పరిశ్రమకు అగచాట్లు మొదలు అయాయి. యాంత్రికమైన వస్త్రపు మిల్లు పరిశ్రమలో ఒక శతాబ్దిగా విషమమైన పోటీ ఏర్పడ్డా, దేశములో యీ పరిశ్రమ యింకా పేరూని నిలదొక్కుకోగల్గిందంటే, అది దాని సహజసిద్ధమైన పటిష్ఠతకు జీవనత్వాలకు ప్రబల నిదర్శనం

నేటికీ, యీ దేశంలో వ్యవసాయం తర్వాత చెప్పుకోదగిన పెద్ద కుటీర పరిశ్రమ యిదే గ్రామసీమలలో యీ పరిశ్రమవల్ల 2 కోట్ల మంది జీవనాధారం వృత్తి లభిస్తోంది దేశ ప్రజకు అవసరమైన బట్టలలో మూడో వంతు యిది ఉత్పత్తి చేస్తోంది భారత దేశంయొక్క గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అది ప్రముఖ పాత్ర వహిస్తోంది "సెన్సు నిధిని" సృష్టించి తద్వారా చేనేత పరిశ్రమను పునరుద్ధరించాలని ప్రభుత్వము 1953 ప్రారంభంలో సంకల్పించింది కాని 1954 కుగాని నిధి క్రింద పథకాలను అమలు జరపడానికి తగు యంత్రాంగంయేర్పాటు కాలేదు మన జాతీయ ప్రభుత్వం ధర్మమా అని ఈ నిధి క్రింద అనేక ఉపయోగకరమైన పథకాలను ప్రారంభించి చేనేత పరిశ్రమను సర్వవిధాలా ఆదుకుంటున్నారు

చేనేత కుటీరాలలో నూటికి 40 మందిని సహకార సంఘాలలో సంఘటితపరచడం జరిగింది చేనేత పరిశ్రమను పునరుద్ధరించే కార్యక్రమం శరవేగంతో ముందుకు సాగిపోతోంది. ఈ సంధి సమయంలో సెన్సు నిధిని తగ్గించినా, పరిశ్రమకు చేస్తున్న యితర సహాయాన్ని పరిమితంచేసినా

ఇంతవరకు జరిగిన మేలంతా తుడిచిపెట్టుకుపోవడమేగాక మొదటి కేటాయింపు చేచ్చే ప్రమాదం ఉంది

ఉపాధి కల్పతరువు

దేశం సర్వతోముఖంగా ఆర్థికాభివృద్ధి సాధించాలంటే, పారిశ్రామిక పరిశ్రమలను భారీ పరిశ్రమలను విరివిగా స్థాపించవలసిందే అందులో సందేహంలేదు కాని చేతిపరిశ్రమలు, గృహ పరిశ్రమలు వీటివల్ల దెబ్బ తినకూడదు ఇవి పదాలు లెక్కకు మిక్కిలిగాఉండి, నిరుద్యోగంతో విసిగి వేసారుతున్న మనదేశంలో, పేలాది మందికి జీవనోపాధి చూపించగల చేతి పరిశ్రమలకు గృహ పరిశ్రమలకు ఎనలేని ప్రాముఖ్యం ఉందని చేళ చెప్పనవసరంలేదు ఈ పరిశ్రమలకు ప్రత్యేకించి విదేశీ ద్రవ్యం ఏమీ అక్కరలేదు ప్రస్తుతం యీ పరిశ్రమలే ఎంతో విదేశీ ద్రవ్యాన్ని ఆర్జించగలవు

ఉద్యోగ కల్పతరువులనదగిన ఈ చేతి పరిశ్రమలను దెబ్బతిని వాటి స్థానే యితర పరిశ్రమలను పెంపొందించడం ప్రగతి అనిపించుకోదు చేతిపరిశ్రమలు, గృహపరిశ్రమలలో ముఖ్యంగా చెప్పుకోదగినవి చేనేత పరిశ్రమ, ఖాదీగ్రామ పరిశ్రమలు, చేతివృత్తులు ఇవి ప్రభుత్వం నెలకొల్పిన ఆయా బోర్డుల మార్గదర్శకత్వంలో చెప్పుకోతగ్గ అభివృద్ధి సాధించాయి ఈ అభివృద్ధిని ఇప్పుడు నిరోధించడం ప్రత్యేక చర్యే అవుతుంది

పెట్టవలసిన పెట్టుబడి దృష్ట్యా చూస్తే, భారీపరిశ్రమలకంటే, చేతి పరిశ్రమలూ, గృహపరిశ్రమలే అనేక రెట్లు ఎక్కువ ఉద్యోగావకాశాలు కల్పిస్తాయనడం నిర్వివాదం. నిరుద్యోగంతో తలక్రిందులౌతూ జీవనాధారతరతంపరగా పెరిగిపోతున్న మనదేశంలో జీవనోపాధులు కల్పించడం ఎంత అవసరమో వివరించడం అవసరం

పరిశ్రమలుయాంత్రికమై స్వయం చోదితమైన కొద్దీ ఉద్యోగాలు తగ్గిపోతాయి అందువల్ల కొత్త ఉద్యోగావకాశాలు కల్పించడం మరింత అవసరం అవుతుంది ఈ దేశంలో ఎక్కువమంది పల్లెల్లోనే నివసిస్తున్నారు వారికి ఉచితమైన జీవన ప్రమాణం భద్రతకల్పించడం న్యాయం అనిపించుకుంటుంది పెద్ద పరిశ్రమల వల్ల లాభంపొందేవారు కొందరుంటారనేమాట నిజమే అయినా, గ్రామాలలో కనీసావసరాలుకూడా గడవక కష్టాలపాలౌతున్న కోట్లాది జనంతో పోలిస్తే వారి సంఖ్య బహు స్వల్పం. అందువల్ల మూడో ప్రణాళికలో చేతి పరిశ్రమలకు గృహ పరిశ్రమలకు ఇప్పటికన్నా ఇబ్బడి ముబ్బడిగా డబ్బు కేటాయించడం అవసరం.

రిబేటు

చేనేత పనివారికి నూలు ఏ ధరకు దొరుకుతుందో అంతకంటే చాలా తక్కువ ధరకు మిల్లులకు లభ్యం అవుతుంది ఈ వ్యత్యాసాన్ని తొలగించడానికే చేనేత వస్త్రాల అమ్ముకంపై రిబేటు అంటూ ప్రారంభించబడింది. 1956 వ సంవత్సరం చివరలో మిల్లు గుడ్డలపై ఎక్సైజు సుంకాలు విధించి వాటిని క్రమంగా పెంచుతూ వచ్చారు. నూలు ధరల్లో వ్యత్యాసాన్ని తొలగించడమే రిబేటును ముందుకుచేయడంలో ఉద్దేశం గనుక, మిల్లు బట్టలపై ఎక్సైజు సుంకాన్ని పెంచడంతోపాటు క్రమంగా రిబేటును తగ్గించడానికి 1957 లో చేనేత మండలి సమావేశంలో చేనేత పరిశ్రమ ప్రతినిధులు అంగీకరించారు.

కాని 1957 వ సంవత్సరాంతంలోను, 1958 వ సంవత్సరంలోను మిల్లు బట్టలపై ఎక్సైజు సుంకాలు తగ్గించారు దీనితో రిబేటును క్రమపద్ధతి పూర్వం చేనేత పరిశ్రమ పరిస్థితి ఎలా ఉండేదో మళ్ళీ అలాంటి పరిస్థితే సిద్ధమైంది ఏమైనా చేనేత పరిశ్రమ రిబేటు కోసం కలకాలం ప్రాకులాడదలచుకోలేదు చేనేత వస్త్రాలకు సురక్షితమైన మార్కెట్లు ఏర్పాటు చేయగానే రిబేటును స్వచ్ఛందంగా వదలుకోవడానికి అది సిద్ధంగా ఉంది

సురక్షితమైన మార్కెట్లు

భారతదేశపు చేనేత వస్త్రాలకు పాకిస్తాన్, బర్మా, ఇండొనీషియా లలో చిరకాలం నుండి గిరాకీ ఉంటోంది కాని దేశవాళీ చేనేత పరిశ్రమలను కాపాడుకోడంకోసం భారతీయ చేనేత వస్త్రాల దిగుమతిపై ఆంక్ష విధించడంతో, ఈ మార్కెట్లను భారతదేశం కోల్పోవలసి వచ్చింది చేనేత వస్త్రాల దిగుమతిపై క్రమంగా నిర్బంధాలు పెంచి నిషేధం కూడా పై దేశాల అడుగుజాడలను అనుసరిస్తోంది ఫలితంగా చేనేత పరిశ్రమ స్వదేశానికే పరిమితం కావలసి వచ్చింది చేనేత పరిశ్రమకు రక్షణ కల్పించి దేశంలో సుస్థిరమైన మార్కెటు కల్పించవలసి ఉంటుంది

చేనేత పరిశ్రమకు చేస్తున్న ముఖ్యమైన సహాయం ఒకటి ఖరీదంటే, పేటా చేనేత వస్త్రాలు ఇరవడం చేనేత పరిశ్రమకు దేశంలోగల ప్రాముఖ్యాన్ని అది నిర్వహించే పాత్రను ప్రజలకు వివరించి చెప్పడానికి యీ సప్తాహం ఎంతో ఉపయోగపడుతోంది ఈ సప్తాహాలలో మన జాతీయ నాయకులు పాల్గొనడం, చేనేత వస్త్రాలను విరివిగా కొనవలసిందిగా విజ్ఞప్తులు చేయడం వగైరా తతంగాలవల్ల, చేనేత పరిశ్రమకు ఎంతో చేయూత లభిస్తోంది ప్రభుత్వం ఏం సహాయం చేసినా చేయకపోయినా, చేనేత పరిశ్రమ భవిష్యత్తు అంతిమంగా ప్రజల ఆదరాభిమానాలపైనే ఆధారపడి ఉంటుందనేది రూఢి అందరి అభిరుచులకు, అందరి కాహాతుకు, తగిన వివిధ రకాల వస్త్రాలను చేనేత పరిశ్రమ ఉత్పత్తి చేస్తోంది చేనేత వస్త్రాలు సున్నితమైనవి, మన్నికగలవి; చౌకలో లభిస్తాయి చేనేత వస్త్రాలపై మక్కువ పెంచుకుని చేనేత పరిశ్రమను ఆదరించి పోషించవలసిందిగా యీ సందర్భంలో నేను ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను

మార్కెటు పరిస్థితుల్ని గమనించి తగు రకాల వస్త్రాలను ఉత్పత్తి చేస్తూ ఎట్టి పరిస్థితుల 'నైనా సరే పరిమాణాలను నిలబెట్టవలసిందిగా నాతోటి చేనేత పారిశ్రామికులకు విజ్ఞప్తి చేస్తున్నాను

గుంటూరులో ఇంటర్ నేషనల్ హౌస్‌కు ప్రారంభోత్సవం

భారతరక్షణమంత్రి కృష్ణమీనన్ చే

గుంటూరు, ఫిబ్ర 7

ఇక్కడ భారత రక్షణమంత్రి (శ్రీ వి కె కృష్ణమీనన్ ఇంటర్నేషనల్ హౌస్‌కు ప్రారంభోత్సవం చేశారు పుస్తక ప్రచురణ ఉపన్యాసాలు చర్చలు సమావేశాల ద్వారా భారత మరియు అంతర్జాతీయ వ్యవహారాల పరిశీలించుట యేతనసంస్థాపనోద్దేశము

రాజధాని నగరంలో జూద వ్యాపారం

కొందరు ఏజెంట్లు, వారి అనుయాయుల అరెస్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 8

పోలీస్ అసిస్టెంటు కమిషనర్ పెద్దారెడ్డి సబ్ ఇన్‌స్పెక్టర్ కె డేవిడ్ వెల్సన్‌లతో కాచీగూడా అఫ్‌జల్ గంజ్‌లలోని జూదస్థలాలపై దాడిచేసి ముగ్గురు సట్టా ఏజెంట్లు మరో ఏడుగురిని అరెస్టు చేశారు. కాచీగూడా వద్ద వీరు అజీముద్దీన్ అను సట్టా ఏజెంటును కొండయ్య, నరసింహులను మరో ఇరువురిని అరెస్టు చేశారు వీరి వద్ద జూద ద్రవ్యం రు 46 పట్టుకొనబడినది అదే వీధిలో మరొక స్థలములో గణేశ్‌రామ్ అనే సట్టా ఏజెంటు అతని అనుచరులు దుర్గయ్య, అబ్దుల్ హఫీజ్ రుక్ని అంతయ్య, మహ్మద్ హుసేన్‌లు అరెస్టు చేయబడినారు వీరివద్ద జూద ద్రవ్యం రు 90 పట్టుబడినది అఫ్‌జల్ గంజ్ ప్రాంతంలో పోలీసువారు విజులాల్ అనే ఏజెంటును పట్టుకున్నారు అతని వద్దగూడా కొంత నగదు దొరికినది

నిజామాబాద్ - జానకంపేట రోడ్డు

హైదరాబాద్, ఫిబ్ర 8

నిజామాబాదు- బోధన్ రోడ్డులో సిమెంటు కాంక్రీటింగ్ పనులు జరుగుతున్నందున నిజామాబాద్ నుండి జానకంపేట వరకు 6 మైళ్ళ పొడవున రోడ్డు మూసివేయబడింది- 7-2-59 నుండి 4 వారాల పాటు రాకపోకలు ఉండవు ప్రత్యామ్నాయ మార్గంలో నిజామాబాద్ - వార్ని రోడ్డులో మోసాయి మీదుగా జానకంపేట పోవాలి

చేనేత మగ్గాల ఆధునికీకరణ

శ్రీ ఆర్. కె. కాంచన్
(అఖిల భారత చేనేత బోర్డు)

యుగ యుగాలుగా-అందానికి, మన్నికకూ పేరు గాంచినవి భారతీయ చేనేత వస్త్రాలు. ఈనాడు 70 లక్షల మందికి చేనేత పరిశ్రమ జీవనోపాధి కల్పిస్తున్నది వ్యవసాయం తరువాత, హెచ్చు మందికి యిదే ప్రతుకుదెరువు కల్పిస్తున్నది. దేశ ఆర్థిక వ్యవస్థలో సేద్యం తరువాత దీనిదే ప్రధాన స్థానం.

చేనేత పరిశ్రమను ఆర్థికముగా సౌష్ఠవమైన పద్ధతులలో పునర్వ్యవస్థీకరించడానికి అఖిల భారత చేనేత బోర్డు రాష్ట్ర ప్రభుత్వాల తోడ్పాటుతో పెక్కు కార్యక్రమాలు కొంది. వీటిల్లో నమూనాలు తయారు చేయడం, సాధన సామగ్రి పనిముట్లు, నేతలో క్రొత్త విధానాలు అత్యంత ప్రధానమైనవ

జాగ్రత్త! సకలును చూచి మోసపోవద్దు
సరియైన అసలు గుర్తులను చూచి కొనండి
★★★
త్రీ స్టార్స్ క్వీన్ బ్రాండి
తయారు చేయువారు దశరథ్ అండ్ కో, మైసూరు
మీరు కొనేముందు ముఖ్యమగు మూడు విషయములను గమనించండి
సీసా మూతపై దశరథ్ అండ్ కో అండ్ ఇరాని మైసూరు
తెల్లని లేబిలుపై నలుపు మరియు బంగారు రంగుగల అక్షరములు.
తయారు చేయువారు
దశరథ్ అండ్ కో, మైసూరు
DASARATH & Co., MYSORE
అన్ని బ్రాండి దుకాణములలో దొరకును

త్వరపడి నేడే చూడండి!
THE TEN COMMANDMENTS
PLAZA - ప్లాజా
Secunderabad, సికింద్రాబాద్
ఫోన్ 6555.
(Cima) నేడు 2 ఆటలు 5-0 మరియు 9-15 గం॥

నేటిరాత్రి నేటిరాత్రి
విజయా ప్రొడక్షన్సు
అప్పుచేసి పప్పుకూడు
[తెలుగు]

శ్రీ ఎస్. టి రామారావు, జమున, జగ్గయ్య, సావిత్రి, ఎస్. వి రంగారావు, సి ఎస్. ఆర్, శివరావు, రేలంగి, గిరిజ, ఇ వి సరోజ గేవాకలర్ నృత్యములు
సాగర్ & ప్యారడైజ్
6-0 & 9-30 గం॥ 6-15 & 9-45 గం॥
ఫిబ్రవరి 10 వ తేదీవరకు ప్రతిరోజు సా॥ 2 30 గం॥ మ్యాటినీ
ప్యారడైజ్ టాకీసులో ఉ॥ 10-0 నుండి 1-0 గం॥ వరకు
మరియు ఆటల సమయములోను హెచ్చుతరగతులకు అడ్వాన్సుబుకింగ్ గలదు
మరియు మార్కండేయ - వరంగల్.
(Trupix) (విజయ విడుదల)

10 వ సంయుక్త వారము
అన్నపూర్ణా వారి.
మాంగల్యబలం

శ్రీ॥ సావిత్రి, రాజసులోచన, కన్నాంబ, సూర్యకాంతం, నాగేశ్వరరావు, రంగారావు, రేలంగి, రమణారెడ్డి
ప్యాలెస్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్ రామా వరంగల్.
ఆటల సమయాలు 6-00, 9-30 గం॥
నవయుగ రిలీజ్.
(Trupix)

ఢిల్లీలో రిపబ్లిక్ ఉత్సవాల్లో పాల్గొన్న కళాకారులకు సన్మానం

హైదరాబాదు ఫిబ్రవరి 8

ఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవ సందర్భములో పాల్గొనుటకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము తరపున పంపబడిన కళాకారబృందము ఫిబ్రవరి4న రాజధానికి వావసువచ్చినది ఈబృందమునకు శ్రీ సయ్యద్ బీన్ మహమ్మద్, శ్రీగోపాలరాజ్ భట్ వాయకత్వం వహించి మొన్న ప్రభుత్వచిత్రకళకళాశాలలో జరిగిన సన్మాన సభయందు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ విశ్వనాథ్ ముఖర్జీ ఢిల్లీలో టూర్ తరపున శ్రీ గోపాలరాజ్ భట్ కివ్వబడ్డ పతకములను పాల్గొన్న వారందరికి బహూకరించారు

భారత రాజధానిలో అదిలాబాదు లోని ఊట్నూరుకు చెందిన మథురై తెగకుచెందిన 27 గురు పురుషులు, 15 గురుస్త్రీలు తమసహజదుస్తులతో జానపద నృత్యమును చేసిరి శ్రీఅబ్దుల్లాఅజ్జల్ అలిదీ వీరినందరినీ అరణ్య ప్రాంతము నుండి ఎన్ని తీసుకొని రాగా శ్రీభట్ కొన్ని నెలలనుండి రాష్ట్ర ప్రభుత్వము తరపున ప్రత్యేకశిక్షణనిచ్చిరి ఢిల్లీలో ప్రదర్శనానంతరము ప్రధానినెహ్రూ మథురై తెగల దుస్తులయందు అలంకరింపబడిన 800 సంవత్సరముల నాటి నాణెములను పరిశీలించి అచ్చెరువొందిరి హాలండు, రష్యా, జర్మనీ, అమెరికాలనుండి విచ్చేసిన ప్రతినిధులు తెగల నృత్యములందు వారి వేషభాషలందు ప్రత్యేక శ్రద్ధను కనపరిచిరి హాలండ్ నుండి వచ్చిన మహిళా ప్రతినిధి మథురై తెగ వారి కండ్లు, ముక్కు రంగును బట్టి ఒకప్పుడు వీరు ఉత్తరాది వారనియు ఆర్యన్ తెగకు చెందినవారని అంచనా వేసిరి రష్యన్ ప్రతినిధులు "మథురై తెగకు తోజాక్స్ తెగకు దగ్గరి పోలికయున్నదని" అభిప్రాయ పడిరి

జనవరి 28న ప్రధానినెహ్రూ దేశ కళాకారులకిచ్చిన అల్పాహార విందులో ఆంధ్రప్రదేశ్ జాన పద గేయములను ప్రత్యేకముగ విని ప్రశంసించిరి ఇందు రాష్ట్ర జాతీయ గీతము శిక్షకుడు హిందీకవి మైన శ్రీవసంతరావుతుల్జాపూర్‌కర్, నిజాంకళాశాల విద్యార్థి శ్రీ మంగపతిరావు, శ్రీ గోపాల రాజు భట్, శ్రీ యం ఆర్ వాయుడు వివేకవర్ధని సాయం కళాశాల విద్యార్థిని కుమారిసరళా దీక్షిత్, కుమారిలక్ష్మి డమ్మర్ శ్రీబాలకృష్ణ పాల్గొనిరి శ్రీ వసంతరావు 14 భాషలలో 'భాషా ఐక్యతను' గూర్చి పాడిన జాతీయ గేయమును ప్రధాని నెహ్రూ 22 నిమిషములవరకు అట్లే నిలువబడి అత్యంత శ్రద్ధతో వినిరి రాష్ట్రపతి భవనములో జనవరి 28 న జరిగిన ఎట్ హోం' సమయములో కూడ ఆంధ్ర బృందము గేయములను వినిపించిరి లాల్ ఖిల్లాలో సంగీత నాటక అకాడమి ఆధ్వర్యమున ఏర్పాటు చేయబడ్డ కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ బృందము పాడిన జానపద గేయములు హిందూస్థాన్ టైమ్స్ మొదలగు ఢిల్లీ వార్తా పత్రికల ప్రశంసల నందుకొనెను శ్రీ బాలకృష్ణ తబలా వాద్యము ప్రత్యేకముగ పేర్కొనబడ్డది రక్షణశాఖ ఉద్యోగుల ఆధ్వర్యమున జనవరి 31 న తాల్‌కొటారా గార్డెన్‌లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమము రక్షణ శాఖ డెప్యూటి కార్యదర్శి శ్రీ రాజన్ అధ్యక్షతను జరిగెను కళాకారబృందమునకు ప్రత్యేక బహుమతి ఒసంగబడెను ఢిల్లీఆకాశవాణి ఆంధ్రప్రదేశ్ ఆర్టిస్టుల కలపండి చేయిచేయి' (దేవులపల్లి కృష్ణశాస్త్రి రచించినది) మరియు "క్రొత్తక్రొత్త కోడెలు కట్టి" జానపదములను గేయములను రికార్డుచేసి జనవరి 26 న రిలే చేసిరి బృందమునకు ఒక "స్టాఫ్"ను బహూకరించిరి ఫిల్ము డివిజన్ వారు ఆంధ్ర ప్రదేశ్ జానపద నృత్యములను, యితర రాష్ట్ర ప్రతినిధుల నృత్యములతో దేశమంతటావిడుదల చేశారు నృత్యములు స్థానికముగ "ఆలోక్ టాకీసులో" ప్రదర్శింపబడుచున్నవి

నేడు ఆదిలాబాదు జిల్లాలోని ఊట్నూరు తాలూకాలోని కేసలాపూర్‌లోని గోండ్లజాతర సందర్భంగా గోపాలరాజ్ భట్ బృందము 'మథురై' నృత్యము ప్రదర్శించెదరు రాష్ట్ర ముఖ్యమంత్రి, రిపబ్లిక్ మంత్రి, మరియు పి డబ్ల్యు డి మంత్రి జాతరను సందర్శించుటకు వచ్చినపుడు ప్రదర్శనమును కూడా చూస్తారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠ్యాయ సంఘపు వార్షికమహా సభల సభల సందర్భంలో వివేక వర్ధని ఉన్నత పాఠశాలయందు శ్రీ వసంతరావు తుల్జాపూర్‌కర్, శ్రీ మంగపతిరావు కుమారి సరళాదీక్షిత్, కుమారి లక్ష్మి జానపద గేయములను సాంస్కృతిక కార్యక్రమ సందర్భములో పాడినారు. (ప్రెస్)

మీకు తెలియునా?

భారత ఆకాశవాణి

1 దేశంలో మూడింట రెండు వంతుల ప్రాంతానికి 28స్టేషన్లద్వారా 55 ట్రాన్స్మిటర్లద్వారా ఆకాశవాణి రేడియో కార్యక్రమాలను ప్రసారం చేస్తోంది అన్ని దేశభాషా ప్రాంతాలు ఇందు వల్ల ప్రయోజనం పొందుతున్నాయి

2 1957 అక్టోబరు 3 న ఆకాశవాణి "వివిధ భారతి" అనే పేరుతో వినోదాత్మకమైన ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది ఈ కార్యక్రమంలో రోజూ 6 గంటల 45 నిమిషాలసేపు శ్రోతలు లలిత సంగీతం, కథానికలు, హాస్యకథలు వంటివి వినవచ్చును ఆదివారాలలోను ముఖ్యమైన సెలవు దినాలలోను ఈకార్యక్రమం 9 గంటల 30 నిలసేపు సాగుతుంది అన్ని రోజులలోను 90 నిముషాలసేపు కర్నాటక సంగీత కచ్చేరీలు జరుగుతాయి

3 ఆకాశవాణి దేశీయ కార్యక్రమాలలో 16 ప్రధాన భాషలు, 48 మాండలికాలు, 29ఆదివాసులభాషలు ఉపయోగించబడుతున్నాయి

4 ఆకాశవాణి రోజు॥ దేశీయ కార్యక్రమంలో మొత్తం 9 గంటల 30 నిముషాలసేపు 18 భారతీయభాషలలో 47 సార్లు వార్తా ప్రసారాలు జరుపుతోంది- విదేశీయ కార్యక్రమములో రోజూ 4 గంటల 54 నిముషాలసేపు 18 భాషలలో 30 సార్లు వార్తా ప్రసారాలు జరుపుతోంది

5. గ్రామీణులలో రేడియోనువినే అలవాటును ప్రోత్సహించడానికి ఆకాశవాణి రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రామాణికమైన రేడియోసెట్లను సరఫరాచేస్తోంది ఈ రేడియో సెట్లకు నూటికి 50 వంతుల సబ్సిడీ ఇస్తున్నారు 1958 డిసెంబరు వరకు 41 627 సెట్లు యీవిధంగా సరఫరా చేయబడ్డాయి. 1959 మార్చినాటికి ఈపథకంకింద అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు 46,767 సెట్లు సరఫరా కాగలవు

6 ఆకాశవాణి జాతీయ కార్యక్రమంలో యింతవరకు 84 జాతీయ నాటక కార్యక్రమాలు, 15 సంగీత నాటకాలు, 20 ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారం అయాయి- జాతీయ ప్రసంగ కార్యక్రమం ప్రతి బుధవారమునాడు, జాతీయ సంగీత కార్యక్రమం ప్రతి శనివారం నాడు ప్రసారము అవుతుంది ఒకభాషలోనిఉత్తమ నాటకాన్ని లేదా ప్రత్యేక కార్యక్రమాన్ని మాతృకగా తీసుకుని అన్ని ఇతర భాషలలోను దాని అనువాదాలను ఏకకాలంలో వివిధ కేంద్రాల నుండి ప్రసారం చేయడం జరుగుతోంది

7- ఆకాశవాణికి స్వంత వాద్య బృందం ఒకటి ఉంది ఇందులో 27 వాద్యాలు ఉన్నాయి ఈవాద్య బృందముశాకిదాసు" "కాళిదాసు" "మేఘదూత" వంటి కావ్యాలను సంగీత కళాఖండాలుగా రూపొందించి ప్రసారము చేయడానికి ప్రయత్నించింది

8 సంగీతం, నాటకం, సారస్వతం వంటి సాంస్కృతిక ప్రక్రియలను అభివృద్ధిపరచడానికి ఆకాశవాణి ఎంతో కృషిచేస్తోంది-ఇందుకు ఏటా అయా రంగాలలో జరిగే ఉత్సవాలే నిదర్శనం- సంగీతసమ్మేళనం, జాతీయ కవి సదస్సు, సాహిత్య సమారోహం, సర్దార్ పటేల్ స్మారకోపన్యాసాలు, అంతర్విశ్వ విద్యాలయ రేడియో చర్చల పోటీలు, రేడియో వారోత్సవాలు మొదలైనవి ఏటేటా జరుగుతున్నాయి- దేశంలో వివిధ ప్రాంతాలలో జరిగే ప్రధానమైన సంగీత గోష్ఠుల కార్యక్రమాలను కూడా ఆకాశవాణి ప్రసారం చేస్తోంది-

. . .

శెలవు కాలంలో జీతం

హైదరాబాద్ ఫిబ్ర 8

కేంద్ర ప్రభుత్వోద్యోగులు రిపైర్ కావటానికి సన్నాహంగా తీసుకునే శెలవుకాలంలో మరొక ప్రభుత్వ లేక ప్రైవేటు ఉద్యోగానికి అనుమతించబడినయెడల, వారి సెలవుకాలపు జీతం యికముందు సగం జీతంగా లెక్కించబడుతుందని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది యీ ఉత్తరువు కేంద్ర ప్రభుత్వోద్యోగులందరికీ వర్తిస్తుంది లోగడ జరిగిన కేసులకు వునః పరిశీలన ఉండదు

మహబూబాబాద్ కాంగ్రెసుపై అసత్యారోపణలు

తాలూకా కమిటీ కార్యదర్శి శ్రీ వి వెంకటరెడ్డి ప్రకటన

మానుకోట ఫిబ్రవరి 8

మహబూబాబాదు తాలూకా అధికార కాంగ్రెస్ వారిచే హత్యలు లూటీలు అనే శీర్షికతో ది 4-2-59 వ తేది విశాలాంధ్రపత్రికలో, వరంగల్లు జిల్లా కమ్యూనిస్టు కమిటి పక్షమున ఒక ప్రకటన వెలువడినది ఈలాంటి నిందాపూర్వకమైన, కాంగ్రెసు వ్యతిరేక ప్రచారము కొంత కాలమునుండి కమ్యూనిస్టులు తీవ్రంగా కొనసాగిస్తున్నారు వారి పార్టీ మానుకోట తాలూకాలో జరుపుచున్న అవినీతి కరచర్యలవలన రోజురోజుకుపతనమై పోతువున్నది ఉదాహరణకు, గొల్లి గూడెం గ్రామమందు పెద్దిని జీడయ్య అను కాంగ్రెసు కార్యకర్తను హత్య చేసినందువలన ఆ పరిసర గ్రామాలలో పార్టి యందు తీవ్ర నిరసన ప్రజలలో కానవస్తూ వున్నది వెన్నారం గ్రామములో కమ్యూనిస్టులమని చెప్పుకుంటున్నవారు చేసిన దొంగతనములు దౌర్జన్యం మొదలైనవి అందరు ఎరిగినవే ఈ పరిసర గ్రామాలలో కమ్యూనిస్టులు ప్రజలముందుముఖము చూపలేకుండవున్నారనుటలో అతిశయోక్తి లేదు ప్రజల ఆదరాభిమానములకు దూరము అవుతూ తమ అస్థిత్వము పోగొట్టుకుంటూవున్నకమ్యూనిస్టులు ఉక్రోశం కొద్ది కాంగ్రెసు కార్యకర్తలపై నిరాధార నిందారోపణలు చేస్తూ ఎడతెరిపి లేని దుష్ప్రచారము చేస్తూ వున్నారు

వరంగల్లు జిల్లా కమ్యూనిస్టుకమిటి వారి ప్రకటనలో చూపబడిన ఏ సంఘటనలోను, కాంగ్రెసు కార్యకర్తలకు ఎట్టి సంబంధము లేదు కాంగ్రెసుఅధికార పక్షులు చట్ట విరుద్ధ చర్యలు, జర్విసట్లూ యీనాటివరకు ఎవరు ఋజువు చేయలేదు. ముంగిముడ్లు, రామన్నగూడెం గ్రామమందలి గొల్లల లరిబాడిల తగాదాలను ఏ కాంగ్రెసు కార్యకర్త ప్రోత్సహించలేదు అచ్చటి ఏ సంఘటనతోను కాంగ్రెసుకు ఎట్టి సంబంధము లేదు కోరుకొండపల్లిలో ఒక కుటుంబ మందత తగాదాలవలన జరిగిన సంఘటనపై పోలీసు తగు చర్య తీసుకొనుచున్నది. తోడేళ్లగూడెం, వెన్నారం, అమ్మపాలెం మొదలగు గ్రామాదుల్లో కాంగ్రెసువారు ఎవరుఎట్టి చట్టవిరుద్ధ చర్యలకు పూనుకోలేదు నిందారోపణ చేయదలచినవారు తగు అధికారంతో ప్రభుత్వ సమక్షమున న్యాయవాదము చేసి నిందితులపై తగుచర్య జరుపుటకు కృషి చేయుట సమంజసము కాని అసత్యముగా ప్రతి సంఘటనను కాంగ్రెసు సంస్థకు మరియు శ్రీ రామచంద్రారెడ్డి గారిని జతపర్చి, అసత్యమైన ప్రకటనలతో నిందాపూర్వకమైన దుష్ప్రచారం సాగించుట సహించరానిది కాంగ్రెసుఎడలబాధ్యతారహితులెవరో, ఎచ్చటనో, ఏదో సంఘర్షణ పడిన వారిచెల్లి, కాంగ్రెసు కార్యకర్తలకు ముడిపెట్టి, సత్యతారహితమైన ప్రకటనలు చేసినంత మాత్రమున ఈ తాలూకాలో కోలుపోయిన తమ పరపతిని కమ్యూనిస్టులు తిరిగి సంపాదించలేరు కాగా, వెన్నారం,గొల్లగూడెం గ్రామములతో శాంతిసాగించిన అనాగరిక చర్యలు ఏవిధంగాను కప్పిపుచ్చబడజాలవు

కాంగ్రెసువిధానమందుఅసంతృప్తి చెందిన కొందరు పెద్ద భూస్వాముల తోను, పాత్తుకదుర్కొని, ఈ తాలూకా యందలి కమ్యూనిస్టులు మేచరాజుపల్లి, బ్రాహ్మణకొత్తపల్లి గ్రామములో కౌలుదార్లను, వారి భూముల నుండి తొలగించుటకు తోడ్పడుతూ వున్నారు మరియు సమాజాభివృద్ధి కార్యక్రమాలకు విరుద్ధముగా ప్రజల్లో సహాయ నిరాకరణభావాన్ని వ్యాప్తి చేయడానికి విపులప్రయత్నము చేయుచున్నారు. సమాజ అభివృద్ధికయి నిర్మాణాత్మకమయిన కృషితో కాంగ్రెసుకార్యకర్తలు ప్రజాభిమానాన్ని చూరగొనుటకు సహించలేని కమ్యూనిస్టులు ఈర్ష్యాద్వేషములతో పత్రికాముఖముగనే యు వికుర్సలవలన కాంగ్రెసు సంస్థకు ఎట్టి కళంకము రాలేదు కమ్యూనిస్టులు బాధ్యతారహితులై ప్రకటనలలో ఉపయోగింపబడుచున్న అసభ్యమైన భాష, నిరాధారమైన నాదాలు మోపు తూ చూపుతున్న వైరము యింతటితో అంత మొందగలదని ఆశిస్తూ వున్నాము

చట్టవిరుద్ధమైన చర్యలుజరుపుచున్న కాంగ్రెసు కార్యకర్తల వివరములు మాకు తెలిపి, తగు ఆధారములతో వారి పేరం ఋజువుపరచిన తగుచర్య తీసుకొనుటకు తాలూకా కాంగ్రెసు కమిటీ సంసిద్ధముగా నున్నది కాని దురుద్దేశముతో కాంగ్రెసునుఅపఖ్యాతి పాలు చేయుట కాంగ్రెసు అగ్రనాయకులను అనాగరికరీతిన నిందించుట మొదలగుచర్యలు తగనివి

ఆంధ్ర ప్రదేశ్‌లో చేనేత పరిశ్రమ

రచన - శ్రీ ఎం పి మదార్

ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ అన్ని కుటీర పరిశ్రమలకంటె పెద్దది- అధిక సంఖ్యాకులట యీ పరిశ్రమ ఉపాధి కల్పిస్తున్నది రాష్ట్రంలోని వివిధ శేంద్రాలలో పత్తి పట్టు ఉన్నినుంచి చేనేత వస్త్రాలను తయారు చేస్తున్నారు

1958 సెప్టెంబరు ఆఖరు వరకూ పత్తి చేనేత వస్త్రాల రంగంలోని 418204 మగ్గాలలోనూ 259888 మగ్గాలూ పట్టు చేనేత వస్త్రాల రంగంలోని 5190 మగ్గాలలోనూ 1898 మగ్గాలు, ఉన్నిచేనేత వస్త్రాల రంగంలోని 15428 మగ్గాలలోనూ 10807 మగ్గాలు సహకార వ్యవస్థ క్రిందకు తీసుకు రాబడ్డాయి పై మూడు రంగాలలోనూగల సహకార సంఘాల మొత్తం సంఖ్య 886

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రెండు కీలక సహకార సంస్థలు ఆంధ్ర ప్రాంతానికీ తెలంగాణా ప్రాంతానికీ వేర్వేరుగా వున్నాయి వీటికి తోడు హైదరాబాదులోని ఉన్ని చేనేత పారిశ్రామికులకు మరొక కీలక సహకార సంఘం పనిచేస్తున్నది

చేనేత పరిశ్రమ రాష్ట్రమంతటా వ్యాపించివున్నప్పటికీ, ముఖ్యంగా ఆరు జిల్లాలలో కరీంనగర్, వరంగల్, మహబూబ్‌నగర్, నెల్లూరు, చిత్తూరు కడప జిల్లాలలో బాగా స్థిరపడింది

ముతక దుప్పట్ల దగ్గరనుంచి అతి సన్నరకం చీరెలు, ధోవతులు వరకూ రకరకాల చేనేత వస్త్రాలు యీ రాష్ట్రంలో తయారవుతున్నాయి నిడ్డివేట నారాయణపేటలలో తయారయ్యే అతి సన్నరకం చీరెలు, రాష్ట్రం వెలుపలా, లోపలా విశేష ఖ్యాతినార్జించాయి

ఈ రాష్ట్రంలో పట్టు, నకిలీపట్టుతో తయారయ్యే హిమ్రూ, మష్రూ, అనే ప్రత్యేక రకాల వస్త్రాలు, సంగారెడ్డి ఆయార్డ్‌లలో తయారయ్యే రుమాళ్ళు ముఖ్యంగా పేర్కొనదగ్గవి మంగళగిరిలో తయారయ్యే పోలీసు వారి తలపాగాలకు ఉపయోగించే వస్త్రం మరొక ప్రఖ్యాతమైనరకం ఇప్పటి వరకూ 50850 మంది చేనేత పారిశ్రామికులు సహకార రంగం క్రిందకు తీసుకురాబడ్డాయి తెలంగాణాలోని నూలు పంపిణీ కేంద్రాలన్నింటినీ ఉత్పత్తి-విక్రయ కేంద్రాలుగా మార్చి వేశారు మంగళగిరిలో ఒక పరిశోధనా సంస్థను నెలకొల్పడానికి భారత ప్రభుత్వం గ్రాంటు మలజూరు చేసింది సెస్సు నిధినుంచి యిచ్చిన ధనంతో రాష్ట్రంలో 57 అద్దకం కేంద్రాలను నెలకొల్పారు

మంగళగిరిలో నిర్మాణంలో వున్న వస్త్రాలను నమునుచేసే యంత్రం చేనేత వస్త్రాల ఉత్పత్తి నాణ్యాన్ని పెంపొందించడానికి విశేషంగా తోడ్పడగలదు

చేనేత పారిశ్రామికులకు నూలు కొరతను తీర్చడానికి 1951లో గుంటకల్లులో ఒక నూలు ఉత్పత్తి మిల్లును నెలకొల్పారు ఆ ఫ్యాక్టరీలో నూలు పడికే కదుళ్ళు 11 024 వున్నాయి ఈ ఫ్యాక్టరీ 20,26 నంబర్లనూలు నెలకు 700 బేళ్ళదాకా ఉత్పత్తి చేస్తున్నది ఈ నూలు అంతా ఆంధ్రాకీలక సహకార సంఘంద్వారా పారిశ్రామిక చేనేత పారిశ్రామికుల సహకార సంఘాలకు సరఫరాఅవుతోంది మిల్లులలో కదుళ్ళ సంఖ్యను పెంచడానికి భారత ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఋణాన్ని మంజూరు చేసింది

హైదరాబాద్ చేనేత పారిశ్రామికుల సహకార సంఘం అక్కడే ఒక నూలు, నేత మిల్లును ఖరీదు చేశారు, దానిని సహకార ప్రాతిపదికపై నడపనున్నారు ఆ మిల్లు రిజిస్టరు చేశారు దానికి చేత కో-ఆపరేటివు స్పిన్నింగు మిల్లు అనిపేరు పెట్టారు దానివాటా మూలధనంలో ప్రభుత్వ వాటా క్రింద భారత ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఋణాన్ని మంజూరు చేసింది ఆ మిల్లు సగటున 20 నంబరు నూలును ఉత్పత్తి చేయగలదు

చేనేత సరుకులకు మార్కెటింగు సౌకర్యాల కల్పనకు ఆంధ్రప్రదేశ్‌లో 11వ అమ్మకం డిపోలు, 10 కేంద్ర డిపోలు, 4 మార్కెటింగు కేంద్రాలు 6 అంతరాష్ట్రీయ అమ్మకం డిపోలు, 5 నగర ప్రదర్శన కేంద్రాలు, 6 సంచార శకటాలు వున్నాయి —

రిపబ్లిక్ రోజున గాంధీ చిత్రమును తుడుచుటకు బట్టకూడ కరువైనది!

మేడ్చల్, ఫిబ్ర 7

మేడ్చల్‌లో ఒక స్థానిక పాఠశాలయందు రిపబ్లిక్ రోజున గాంధీ చిత్రమును తుడుచుటకు గుడ్డపేలిక కూడ కరువై ఒక ప్రధానోపాధ్యాయుడు చీపురును ఉపయోగించడం, కొంతమంది అదిచూచి ప్రశ్నింపగ సమయానికి వస్త్రము చిక్కనందున అట్టిపనిచేయవలసివచ్చిందనిఅప్రధానోపాధ్యాయుడు సమాధానం చెప్పడం ప్రజలలో సంచలనం కలిగించి పైఅధికారులకు తెలుపగా, విద్యాశాఖాధికారు లీవిషయాన్ని స్వయముగా దర్యాప్తు చేస్తున్నారు

గ్రామగ్రామాన 'డి-డే' నిర్వహణ

కొల్లాపూర్, ఫిబ్రవరి 8

ఈ మధ్య జరుపబడిన "డి-డే" రోజున కొల్లాపూర్ వీధులందు జరిగిన ఊరేగింపులో తాలూకా నలుమూలల గ్రామాలనుండి ఉపాధ్యాయులు వచ్చిరి తాలూకా ఉపాధ్యాయసంఘ శాఖాధ్యక్షులు శ్రీ నరసంపేటారి బహిరంగసభకు అధ్యక్షత వహించిరి శ్రీ అనంతరామశర్మ శ్రీ కె నారాయణ, శ్రీ శ్రీనివాసరావు శ్రీ విజయ రామవాచారి, శ్రీ యాసీన్ శ్రీ గణపతిరావు, శ్రీ భుజంగరావు శ్రీ కె నారాయణ పేకమిటి ఉపాధ్యాయులకు కలిగించిన అన్యాయమును ఎదుర్కొనవలెనని తమ ఉన్యాయములలో పెచ్చరించిరి తీర్మానము ముఖ్యమంత్రికి పంపబడెను

జహీరాబాదు

దీక్షాదిన సందర్భంలో యస్ జి టలు, ఉపాధ్యాయులు, నాలుగవ తరగతి ఉద్యోగులు సినిమా హాలువరకు ఊరేగింపునుతీసి టవున్ మునిసిపాలిటీ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ ఎస్. వెల్ల అధ్యక్షతను బహిరంగసభను జరిపిరి ఉపాధ్యాయుల తరపున శ్రీ యస్ యస్ రెడ్డి, ఎస్ జి టల తరపున శ్రీ చంద్రప్రభాకర్, నాలుగవ తరగతి ఉద్యోగుల తరపున శ్రీ ఫజలుల్లా ఖాన్ మరియు సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఆదవప్పచంద్ర, కాంగ్రెస్ కార్యకర్త, ఎడ్యుకేషన్ కమిటీ కార్యదర్శి శ్రీ తుక్కయ్య బహిరంగ సమావేశమందు ప్రసంగించిరి తాలూకా ఉపాధ్యాయ సంఘశాఖాధ్యక్షులు శ్రీ కె దశరథ్‌రావు పేకమిటీ సిఫారసులకు వ్యతిరేకత తెలుపుతూ తీర్మానమును ప్రతిపాదించిరి శ్రీ ఆర్ రాజు జాతీయ గీతమును పాడిరి

అలంపూర్

తాలూకా ఉపాధ్యాయ సంఘ శాఖాధ్వరమున దీక్షాదినం అలంపూర్‌లో వైభవంగా జరిగింది ఊరేగింపు అనంతరం సెంట్రల్ ప్రైమరీ పాఠశాలయందు శ్రీ టి కృష్ణారావు అధ్యక్షతను సభ జరిగింది ఎస్ జి టలు, నాలుగవ తరగతి ఉద్యోగులు కూడ యిందు పాల్గొనిరి శ్రీ ముత్తయ్య శ్రీ అబ్దుల్ ఖాదర్ ప్రసంగించుచూ పేకమిటి నివేదిక సూత్రరహితముగా, అశాస్త్రీయముగా, అనుచితంగాఉన్నదనివిమర్శించారు అధ్యక్షులుతమఉపన్యాసంలో ప్రభుత్వోపాధ్యాయసంఘము ప్రభుత్వమునకువ్యతిరేకము కాదనియు ప్రభుత్వము తలపెట్టిన విద్య, సామాజికాభివృద్ధి కార్యక్రమాలలో పరిపూర్ణ సహకారము నిచ్చుచున్నదనియు, ఉపాధ్యాయుల హక్కులు, వృత్తి గౌరవమును నిలబెట్టుట యందు సంఘ శాఖలురాష్ట్రమంతటా కృషిచేయుచున్నవని స్పష్టముచేశారు హైస్కూల్ యూనిట్ సెక్రెటరి శ్రీ టబుల్ రెడ్డి కృతజ్ఞతా వందనము చేశారు

నరసంపేట

డి-డే" సందర్భంలో ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాలనుండి ఊరేగింపును జరిపి తాలూకా శాఖాధ్యక్షులు శ్రీ సుదర్శన్ అధ్యక్షతను బహిరంగ సభను జరిపిరి స్థానిక నాయకులు, అడ్వొకేట్లు కూడ యీ సభలో ప్రసంగించుచూ ఉపాధ్యాయులు తమ కనీసపు డిమాండ్లను పాధించుటలో పూర్తి సహాయమును చేసెదమనియు, వేరే తీర్మానములు ముఖ్యమంత్రికి అందజేసెదమనియు కూడ హామీ యిచ్చిరి తీర్మానము ముఖ్యమంత్రికి పంపబడెను

ములుగు

కేంద్ర కార్యాచరణసమితి ఆదేశానుసారము, ఫిబ్రవరి 1న తాలూకా ఉపాధ్యాయశాఖ ప్రశాంతమైన ఊరేగింపును జరిపి ఉన్నతపాఠశాలలో శ్రీ వెంకట్రామాచారి అధ్యక్షతను సభను జరిపిరి శ్రీ అమృత్‌దాస్ తొలుదొల్త పేకమిటి చేసిన లోపములను వెల్లడించిరి తాలూకా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి శ్రీ సి నరసయ్య ములుగు కాంగ్రెసు కమిటి కార్యదర్శి శ్రీ నీలం కనకయ్య శ్రీ వెంకటమల్లయ్య, శ్రీ రాజు, కొందరు ఉపాధ్యాయులు ముఖ్యంగా పేకమిటివలన తెలంగాణా ఉద్యోగులకు జరిగిన అన్యాయాన్ని ఉదహరించారు-

ఇతరస్థలాలు

తమకనీసపు కోర్కెలను ప్రవేశపెట్టుచూ, దీక్షాదిన సందర్భములో రామన్నపేట, యాదాద్రి, కాకల్ వాడి,ఖమ్మంమెట్టు,చలకుర్తి కల్లూరు, దామర్చర్ల, పెద్దవూర దేవరకొండల నుండి ఉపాధ్యాయ సంఘశాఖల తరపున తీర్మాన పాఠములు ముఖ్యమంత్రికి పంపబడినవి పాడ్‌నగర్ తాలూకా యస్ జి టలు, ఉపాధ్యాయులు అట్లే సంయుక్త తీర్మానమును ముఖ్యమంత్రికి పంపిరి రామాయంపేటలో 'డి-డే నాడు పట్వారి శ్రీ రామచంద్రరావు అధ్యక్షతను ఉన్నతపాఠశాలలో తాలూకా ఉపాధ్యాయ సంఘశాఖ తరపున బహిరంగసభ జరిగినది-

ఈ నెలాఖరులో ఇండియాకు వొరొషిలోవ్ రాక

భారతాధ్యక్షుని ఆహ్వానంపై

మాస్కో, ఫిబ్ర 8

భారతాధ్యక్షులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఈ నెలాఖరులో భారతదేశ సుహృద్భావ పర్యటనకు వెళ్ళనున్న సోవియట్ యూనియన్ అధ్యక్షులు వొరొషిలోవ్ వెంట సుప్రీంసోవియట్ కౌన్సిల్ విదేశ వ్యవహారాలకమిషన్ చైర్‌మెన్ నురిట్‌డిన్ ముఖిట్‌డినోవ్‌గూడా వెళ్ళగలడు వీరుకాక వొరొషిలోవ్ వెంట సోవియటు విదేశాంగ మంత్రాంగ ఆగ్నేయ ఆసియా శాఖ ప్రధానాధికారి విక్టర్ లికచిల్‌గూడా ఉండగలరు- వొరొషిలోవ్ బృందంలో జార్జియన్ రిపబ్లిక్ ఉప ప్రధాని విదేశాంగ మంత్రి అయిన మిట్రోఫెన్‌కు బాబా సోవియటువిదేశ ఆర్థిక వ్యవహారాల కమిటీ సభ్యుడు అలగ్జాండర్ పెర్మ్మెలెవ్ ఉండగలరని భావింపబడుచున్నది.

బ్యాంకు ఉద్యోగుల కరువుభత్యం హెచ్చింపు

బొంబాయి ఫిబ్ర 8

1958 రెండవ అర్ధభాగంలో జీవన వ్యయం పెరిగినందున గత జనవరి మొదటి తేదీనుండి భారతదేశంలోని అన్ని బ్యాంకులలో పనిచేసే గుమాస్తాలు మరియు సబార్డినేట్ స్టాఫ్‌కు పదింట ఒకవంతు మరియు పదింట ఒకవంతు కరువు భత్యాన్ని పెంచుటకు నిర్ణయించబడినది

ఇండియన్ బ్యాంకుల అసోసియేషన్ మరియు బొంబాయి కలకత్తా ఎక్స్‌ఛేంజి బ్యాంకుల అసోసియేషన్‌లు తమ సభ్య బ్యాంకులకు ఈ సందర్భంగా తగు ఆదేశాలిచ్చాయి

ఇరాక్‌కు రష్యా సాంకేతిక ఆర్థిక సహాయం

సూత్రప్రాయంగా అంగీకారం

బగ్దాద్, ఫిబ్

ఉన్ని పరిశ్రమ

శ్రీ నార్ని రాజవీరయ్య

అధ్యక్షుడు-పలూరు చేనేత సహకార సంఘం

ఆంధ్ర ప్రదేశ్‌లోని ముఖ్య కుటీర పరిశ్రమలలో ఉన్నిపరిశ్రమఒకటి ఆంధ్ర ప్రాంతంలో 4 వేల మగ్గాలు తెలంగాణా ప్రాంతంలో 11 వేల మగ్గాలు ఈ పరిశ్రమలో నిమగ్నమయి ఉన్నాయి ఉన్ని నేతకు సంబంధించిన పనిపాటులలో కనీసం మగ్గానికి నలుగురైనా పనిచేయవలసి ఉంటుంది ఈ విధంగా ప్రత్యక్షంగా ఉన్ని నేతమీద 60 వేల మందికి పైగా ఆధారపడి ఉన్నారు వీరితో పాటు దీని ఉపవృత్తులపై-అంటే-గొర్రెల పెంపకం ఉన్ని సేకరణ, వడుకుట, మొదలైన పనులలో కనీసం మరొక 60 వేల మందయినా ఉండకపోరు ఉన్ని నేత పారిశ్రామికులు, తదనుబంధ వృత్తులవారు రాష్ట్రమంతటా పలుచోట్ల చెల్లాచెదరుగా ఉన్నారు

ఈ పరిశ్రమను నిర్వహించేవారు ప్రధానంగా కురవలు పిళ్ళు చాలా వెనుకబడిన జాతి ఉన్ని వస్త్రాలు నేయించే మాష్టరు వీవర్లు వర్తకులు వీరి కష్టాన్ని దోచుకుంటూ ఉండేవారు సహకారోద్యమం రాష్ట్రంలో విస్తరించటంతోపాటు ఉన్ని పారిశ్రామికులను కూడా క్రమంగా సహకార సంఘాలుగా ఏర్పాటుచేసి వారి ఆదాయాన్ని, జీవిత ప్రమాణాన్ని పెంచటానికి కృషి ఆరంభమైంది. ప్రభుత్వ పరంగానూ, ప్రజానాయకుల పరంగానూ, ఈ కృషికి ఫలితంగా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో 34 ఉన్ని పారిశ్రామిక సహకార సంఘాలేర్పడి చక్కగా పనిచేస్తున్నాయి ఈ సంఘాలలో మొత్తం 10 200 మంది సభ్యులున్నారు తెలంగాణా ప్రాంతంలో పనిచేస్తున్న ఉన్ని మగ్గాలలో దాదాపు 80 0/0 సహకార సంఘాలలో చేరివున్నవి ఆంధ్రప్రాంతంలోని కంటళ్ళనేత సహకార సంఘాలను పునర్నిర్మాణం చేసి ప్రోత్సహించటానికి తగు కృషి జరుగుతూవుంది ఈ కార్యక్రమము అంతా సెన్సు ప్రణాళికల క్రింద భారతప్రభుత్వమిచ్చే ఆర్థిక సహాయము ద్వారా జరుగుతూవుంది ఆంధ్ర ప్రాంతంలో ఏలూరు పైకార్పెట్సు సొసైటీ అద్వితీయమైన సంస్థ ఇలాటి సహకార సంఘాలలో ఇది మొదటిది ఇక్కడ రకతకాలైన అందాల తివాసీలు తయారవుతున్నాయి

క్రొత్తగా ఏర్పడిన కంబళ్ళ సొసైటీలకు మగ్గం ఒకటికి 10 రూపాయల వంతున వాటా ధనము, 100 రూపాయల వంతున పెట్టుబడి ధనమూ వడ్డీలేని ఋణంగా ఇవ్వబడినవి ఇది 12 ఎండ్లలో తిరిగి చెల్లించవలసి ఉంటుంది ఈ ఆర్థిక సహాయంతో చాలా సొసైటీలు ఉత్పత్తి కార్యక్రమాన్ని చేపట్టకలిగినవి 1955 నుండి 1958 సం॥ వరకు గల మూడు సంవత్సరాలలో రాష్ట్రంలోని కంబళ్ళ సొసైటీలలో పెట్టుబడి ధనం క్రింద 5,13,900 రూపాయలు యివ్వబడినవి ఈ సహాయము వల్ల 5 139 మగ్గాలు క్రొత్తగా పని చేయ నారంభించినవి అయితే ఇంకా యీ వంద రూపాయల చొప్పున కూడా పెట్టుబడి ధనం పొందని మగ్గాలు సొసైటీలకు 4,800 ఉన్నాయి అనలే ఒక్కొక్క మగ్గానికి 500 రూపాయలు పెట్టుబడి సరిపోక, నానా యాతన పడుతూఉంటే యీ స్వల్పం సైతం అన్ని మగ్గాలకు అందకపోవటము విచారకరం చేనేత సహకార సంఘములకు వలెనే యీ సంఘాలకు కూడా అన్ని రకముల అప్పులూ రిజర్వు బ్యాంకు నుండి యిప్పించటానికేర్పాట్లు జరిగినవి కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులకు యీ సొసైటీల ననుసంధించి, వీటికి కావలసిన ఋణాలు వగైరావాటి నుంచి పొందే ఏర్పాటుకూడా జరుగుతున్నది

సెన్సు ప్రణాళికలవల్ల కలిగిన సహాయం ప్రోత్సాహంవలన కంబళ్ళ నేత ఈ రాష్ట్రంలో త్వరగా అభివృద్ధి పొందుతున్నదని చెప్పవచ్చు 1955 1956 సంవత్సరంలో రాష్ట్రములో 5,96,113 రూపాయల విలువగల 37 389 కంబళ్లు ఉత్పత్తికాగా 1957 58 సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలలలో 22,62,336రూపాయల విలువగల 2,41,321 కంబళ్ళు ఉత్పత్తియైనవి దాదాపు పదిరెట్లు ఉత్పత్తి పెరిగింది. అయితే తగినంత పెట్టుబడి ధనం ఉన్నట్లయితే ఇంకా ఎక్కువ ఉత్పత్తి కావటానికి వీలుండేది కనీసంఒక్కొక్క మగ్గానికి 300 రూపాయల వరకైనా పెట్టుబడి లభిస్తేగాని ఉన్ని నేత మగ్గాలు సక్రమంగా పనిచేయటానికి సుళువు ఏర్పడదు సంవత్సరానికి రెండు పర్యాయములు గొర్రెలఉన్ని కత్తిరిస్తారు ఈ రెండు కాలాలలోనూ సొసైటీలు తమకు కావలసిన ఉన్నిని కొని, నిల్వచేసుకోవలసి ఉంటుంది అంతేగాని ప్రత్తినూలులాగా ఎప్పటికప్పుడు ఏదో ఒకధరకు మార్కెటులో కొనుక్కుందామంటే ఉన్ని లభ్యం కాదు ఈ కారణాలచేత ఉన్ని నేత మగ్గాలకు తప్పని సరిగా తగినంత పెట్టుబడిఉంటేనేతప్ప ఈ పరిశ్రమ అభివృద్ధి చెందదు

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం దాదాపు 60 లక్షల గొర్రెలున్నాయి వీటి ద్వారా సగటున 70 లక్షల రూపాయల విలువ గల 70 లక్షల పౌన్లు ఉన్ని లభిస్తుంది ఇందులో 40 లక్షల పౌనుల ఉన్ని బొంబాయి తదితర ప్రాంతాలకు ఎగుమతి చేయబడుతూ ఉంది మిగిలిన 30 లక్షల పౌనుల ఉన్ని మాత్రమే రాష్ట్రములో కంబళ్ల నేతకు లభ్యము అవుతున్నది సగటున నెలకు 20 రోజులు పని చేసే మగ్గానికి నెలకు 75 పౌనుల ఉన్ని నూలు కావలసి ఉంటుంది రాష్ట్రంలో ఉన్న 15 వేల కంబళ్ళ నేత మగ్గాలలోనూ దాదాపు 12 వేలు మాత్రమే పని చేస్తున్నాయి పని చేసే మగ్గాలకుపై లెక్కననుసరించి సాలుకు సగటున 108 లక్షల పౌనుల ఉన్ని నూలు కావలసిఉంటుంది ఈ దృష్ట్యా మన రాష్ట్రంలో ఉన్ని ఉత్పత్తి ఇంకా చాలా పెరగాలి ఇందుకు తగిన కృషి ప్రభుత్వ పరంగానూ, పారిశ్రామికుల పరంగానూకూడా జరగాలి

సెన్సు ప్రణాళికల క్రింద కంబళ్ళ నేత సహకార సంఘాలు వినియోగదార్లకు విక్రయించే కంబళ్ళపైరిబేటు ఇవ్వబడుతున్నది తెలంగాణా ప్రాంతములోని ప్రాథమిక సంఘాలన్నీ 1955 లో ఒక కేంద్ర సంఘాన్ని నెలకొల్పుకున్నది. ఖాదీ కమిషను నుండి రిబేటు రాబట్టుటలో తొడ్పడుటయేకాక రైల్వేలకు, ఆలిండియా హండ్లూం ఫాబ్రిక్సు మార్కెటింగ్ సొసైటికి కంబళ్ళు సరఫరాచెయ్యడం మొదలైన అనేక విధాలుగా తయారు చేసిన నరుకును విడుదలచేయుటలో కేంద్ర సంఘం ప్రాథమిక సంఘాలకు సహాయపడుతున్నది.

కుటీర పరిశ్రమ అన్నిటికీ ఉన్నట్లే ఈ పరిశ్రమకు మిల్లుల పోటీఉన్నది ఉన్ని సహకార సంఘాలు నేసే కంబళ్ళు ముతకగా ఉండటంచేత పేదవాళ్ళు తప్ప మధ్య తరగతి ప్రజలూ, భాగ్యవంతులూ వీటిని కొనటంలేదు నేతలో క్రొత్త విధానాలు, పరికరాలు ప్రవేశపెట్టడం ద్వారానూ తయారయిన కంబళ్ళను ఎనిమింగ్ చేసే పద్ధతి ప్రవేశపెట్టుటద్వారానూ వీటి నాణ్యాన్ని పెంచవచ్చును ఇందుకొరకు రెండవ పంచవర్ష ప్రణాళికలో ఉన్నిని ఏకే యంత్రాలు, వడికే యంత్రాలు,ప్రీ సెసింగ్ యంత్రాలు

గత రెండేండ్లలో తెలంగాణా సాధించిన అభివృద్ధి

పూర్వ హైదరాబాదు ప్రభుత్వ హయాంలో సాధించిన దానికన్నా అధికమట

హైదరాబాదు, ఫిబ్ర 8

ముఖ్యమంత్రి నీలం సంజీవ రెడ్డి ఆంధ్రప్రదేశ్ అస్థిత్వములోనికి వచ్చిన కొద్ది కాలంలోనే తెలంగాణాఅభివృద్ధికై ప్రభుత్వం ప్రయత్నించడమయిన కృషిచేసినదని అన్నారు ఈ రెండేళ్ళకాలంలో సాధింపబడిన తెలంగాణాఅభివృద్ధి పూర్వ హైదరాబాద్ ప్రభుత్వం తన హయాంలో సాధించలేక పోయినదన్నారు.

నిన్న సాయంత్రం లాళాపాలెంలో వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన లా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీసుబ్బారావు ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి నాయకత్వంలో సాధింపబడుతున్న అభివృద్ధిప్రణాళికలు సాగుతున్నవని, ఏనిషింగ్ యంత్రాలు నెలకొల్పటానికి కొన్ని పథకాలు మంజూరైయున్నవి అవి త్వరలో అమలుపరచటానికి ప్రయత్నం జరుగుతున్నది. ఇవి యేర్పడిన పిమ్మట కంబళ్ళ నాణ్యం చాలా వరకు సంతృప్తికరంగా అభివృద్ధి అవుతుంది

ఉన్ని పరిశ్రమను తగిన పద్ధతులపై అభివృద్ధి చేయగలిగితే దానికి ఉజ్జ్వలమైన భవిష్యత్తు ఉన్నమాట వాస్తవం- ఈ పరిశ్రమ బాగుపడితేగాని పైఆధారపడిఉన్న లక్షకు పైబడిన పారిశ్రామికుల జీవన పరిస్థితులు కూడా బాగుపడలేవు ఇందుకు ఉన్ని పారిశ్రామికులకు గొర్రెలనుండి ఉన్ని సేకరించడం మొదలు ఉన్ని యేకటం, వడకటం, రంగులు వేయటం, డిజైన్లు వేయటం నేయటం మొదలైన అన్ని పనులలోనూ శిక్షణ యివ్వాలి పరిశ్రమలో అభివృద్ధికరమైన నూతన పరికరాలను ప్రవేశపెట్టాలి ఇప్పుడు కంబళ్ళ నేత చేతితో నాడివిసిరే మగ్గాలతో జరుగుతున్నది ఈ పద్ధతిపోయి కుచ్చులాగే మగ్గాలు సర్వత్రా ప్రవేశపెట్టితే పరిశ్రమలో వేగంపెచ్చి,పారిశ్రామికునకు మరికొంత మజూరీ అదనంగా లభిస్తుంది సెన్సు ప్రణాళికల క్రింద ఒక్కొక్క ఉన్ని నేత సంఘానికి కొన్ని కుచ్చు మగ్గాలిస్తున్నారు ఉన్ని నూలు వడికే విషయంలో కూడా పాతకాలపు కుదురులే సర్వత్రా ఉపయోగంలో ఉన్నాయి కాలికి త్రొక్కే చరఖాలను ప్రవేశపెట్టటానికి ప్రయత్నం జరుగుతున్నది కుదురులపై నాణ్యమైన నూలు తయారుకాదు సరికదా వేగంగా పని జరగదు కూడాను చరఖామీదనైతే నాణ్యమైన నూలు లభించటమేకాకుండా వేగంగా వడుకు పని జరుగుతుంది కూడాను.

ఇంచుమించు ప్రాథమిక సంఘాలన్నీ తమ సరకుల నమ్ముకోవడానికి విక్రయశాలలు నెలకొల్పుకొన్నాయి కంబళ్ళ వ్యాపారం ఇంకా ఎక్కువ భాగం వర్తకుల చేతిలోనే ఉన్నది సింహళం, బొంబాయి, కలకత్తా, ఉపకమండలం మొదలైన ప్రాంతాలకు వర్తకులు విస్తారంగా కంబళ్ళ నెగుమతి చేస్తున్నారు. ఈ ప్రాంతాలలో మన కంబళ్ళ విక్రయశాలలు నెలకొల్పటం అవసరం. చేనేత వస్త్ర విక్రయానికి తొడ్పడుతున్నట్లే కంబళ్ళ విక్రయానికికూడా ఇతరరాష్ట్రాలలో విక్రయశాలలు నెలకొల్పటానికి ప్రభుత్వం సెన్సు ప్రణాళికలద్వారా సహాయపడటం అవసరం

అన్నిటికంటే ముఖ్యమైన మరొక విషయమేమంటే గొర్రెల మేకలు వాటి ఆరోగ్యానికి కావలసిన సౌకర్యాలు వెంటనే జరగాలి అడవులలోనూ, బంబరు భూములలోను, ప్రభుత్వపు బీళ్ళలోనూ గొర్రెలను ఉచితంగా మేపుకునేవ్వాలి గొర్రెల పెంపకం కేంద్రాలలో తగిన పశువైద్య సౌకర్యాలు కల్పించాలి గొర్రెల పెంపకం శాస్త్రీయంగా జరిగేటట్లు కొందరు ప్రచారకులను నియమించి తత్సంబంధమైన విజ్ఞానాన్ని గొర్రెల పెంపకందారులకు బోధించాలి మేలు రకమైన ఉన్నిచ్చే పొటేళ్ళను, గొర్రెలను ఇతర రాష్ట్రాలనుంచి, విదేశాల నుంచి తెప్పించి, స్థానిక జాతులను అభివృద్ధి పరచడానికి ప్రభుత్వము కృషిచెయ్యాలి వీయినంతమట్టుకు తప్పని సరిగా ప్రభుత్వావసరాలకు కావలసిన కంబళ్లు ఉన్ని నేత సహకార సంఘాలనుంచి కొనాలి ప్రజలలో తగిన ప్రచారంకూడా నిర్విరామంగా జరపవలసి ఉంటుంది- ముఖ్యంగా చలికాలం వర్షాకాలాలలో సినిమా స్లయిడ్లు, పత్రికా ప్రకటనలు మొదలైన వాటిద్వారా విరివిగా ప్రచారం చెయ్యాలి.

అఫ్గానిస్థానుపర్యటనకు నెహ్రూకు ఆహ్వానం

కొత్తఢిల్లీ ఫిబ్ర 8

ప్రస్తుతం భారతదేశ పర్యటనలో ఉన్న ఆఫ్ఘన్ ప్రధాని సర్దార్ మహ్మద్ దావూద్ తమ దేశాన్ని సందర్శించవలసినదిగా ప్రధానినెహ్రూను ఆహ్వానించారు ప్రధానినెహ్రూ ఈ ఆహ్వానాన్ని అంగీకరించారు.

శ్రీకాకుళంజిల్లాలో అగ్నిప్రమాదం

ఒకనిమృతి, 56 పూరిండ్లధ్వంసం

హైదరాబాద్ ఫిబ్రవరి 8

శ్రీకాకుళంజిల్లా దొడ్లవలస గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదం జరిగి 56 పూరిండ్లు కూడుపట్టు కాలిపోయినవి ఒకవ్యక్తి చనిపోయాడు, ఒక ముదుసలికి వళ్ళు కాలి గాయాలు ఏర్పడినవి ప్రమిదలోగల దీపపుత్తి కిరసనాయిల్ డబ్బాలోపడటంవల్లఒక ఇంటమంటలు రగుల్కొని అడబ్బా ప్రేలినది ఆఇంటినుండి మంటలు పొరుగు ఇండ్లకు వ్యాపించినవి ఈఇంటిలో ముందుగదిలో ఉన్నట్టి స్వామి అనునతనికి తీవ్రమైన గాయాలు ఏర్పడి పాండూరు ఆస్పత్రిలోచేర్పబడిన మీదట చనిపోయాడు ఆతని తల్లి సూరమ్మకుగూడా గాయాలు ఏర్పడినవి మంటలవల్ల బొబ్బలెక్కి

నెహ్రూనగర్‌లో మహిళా సేవాసంఘము

హైదరాబాదు, ఫిబ్ర 8

నెహ్రూనగర్‌లో శ్రీమతి సంజీవ రెడ్డి ఫిబ్రవరి 5వ తేదీసాయంకాలము అయిదు గంటలకు మహిళాసేవా సంఘానికి ప్రారంభోత్సవము చేశారు అంబరుచరళు, కుట్టుపని, హిందీ తరగతులు ఈ సంఘం నిర్వహించగలదు దీనిని ఆంధ్రయువతీ మండలి శాఖగా పరిగణిస్తామనీహైదరాబాదు,నికింబాబాదు జంటనగరాలలో వాడవాడలలో ఇటువంటి చిన్నచిన్న సంఘాలు స్థాపించి మహిళాసేవ చేయాలని శ్రీమతి సంజీవరెడ్డి చెప్పారు- జానపద నృత్యము, కృష్ణలీలలు, ఉమాశంకరుల నృత్యము వివిధ పాఠశాలల విద్యార్థినుల చేత చేయబడ్డాయి ఈ సభకు శ్రీమతి ప్రభ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు శ్రీమతులు యల్లాప్రగడ నీరాకుమారి, ఇల్లిందల సరస్వతీదేవి, చంద్రమతీదేవి గార్లు ప్రసంగించారు శ్రీమతి వావిలంకొలను కమల వందన సమర్పణ చేశారు

మహాత్మాగాంధి స్మారక ప్రసూతి ఆస్పత్రి కేసు

హైదరాబాద్, ఫిబ్ర 7

సుల్తాన్ బజారులోనిప్రయివేటుఫిజీషియన్ డాక్టర్ ఆర్ కె కేస్కార్ మహాత్మాగాంధి స్మారక ప్రసూతి గృహ మేనేజింగ్ ట్రస్టీగా పనిచేసే దాని డబ్బును కొంత దుర్వినియోగం చేశాడన్న ఆరోపణను విచారించిన హైదరాబాద్ నాల్గవ సిటీమేజిస్ట్రేటు మహేశ్ నారాయణ ఈ కేసులో తగు సాక్ష్యంలేదని కొట్టివేశారు

ఉపాధ్యాయుని రాజీనామా వార్త

హైదరాబాద్, ఫిబ్రవరి 7

ఆచంపేటలో టీచర్సు యూనియన్ కార్యకర్త రాజీనామావార్త కేవలం అభూతకల్పనయేయని మహబూబునగరజిల్లాఉపాధ్యాయసంఘాధ్యక్షుడు శ్రీ వెంకటరత్నం గోలకొండ పత్రిక విలేఖరికి యీరోజున వివేకవర్ధని హైస్కూలులోని కాన్వకేషన్సుకు హాజరయినపుడు తెలియజేశారు

జిల్లా పంచాయతీ ఆఫీసర్లు

హైదరాబాద్, ఫిబ్ర 8

పూర్వ ఆంధ్రప్రాంతానికి చెందిన జిల్లా పంచాయతీ ఆఫీసర్లు 5-5-58 నుండి కాంట్రాక్టుకంగా గెజిటెడ్ హోదాలో నున్నట్లు పరిగణించాలనీ అనాటినుండి 24 7 59 వరకు రు 200-20/2-300 స్కేలు,24 7-58 నుండి 31-10-58 వరకు రు 800-30/2-420 స్కేలువారికి వర్తించాలనీ, 1-11-58 నుండి వారితీతం 9-1-59 గల 78 నెంబరు జి- ఓ ప్రకారం ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది-

పశ్చిమ బెంగాల్ గవర్నర్

శ్రీమతి పద్మజా నాయుడు డాక్టర్ ఎన్ ఎమ్ జైసూర్యగారల సోదరి శ్రీమతి లీలామణి నాయుడు అస్థికల నిమజ్జన సంగంవద్ద 12వ తేదీ ఉదయం 9 గంటలకు జరుగగలదు.

గ్రామ వార్తలు

త్యాగరాజ వర్ధంత్యుత్సవములు

[స్వ వి]

మంథెన, ఫిబ్రవరి 8

సంగీత కళాసమితి ఆధ్వర్యమున లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో త్యాగరాజ వర్ధంత్యుత్సవములు 29 జనవరినాడు ప్రారంభింపబడి, మూడు రోజులవరకు జయప్రదముగ నిర్వహింపబడినవి

మొదటిరోజు కార్యక్రమమును శ్రీ లంకా విశ్వనాథం, బి డి ఒ ప్రారంభోత్సవము జరిపిన తరువాత త్యాగరాజు యొక్క చిత్రపటము ఆవిష్కరింపబడి ప్రజ్వరిలిడమయిన ఊరేగింపు తీయబడెను తరువాత శ్రీ వేంకటరాజన్న అవధానిగారి అధ్యక్షతన జరిగిన సమావేశములో శ్రీయుతులు గంగా రాజేశ్వరరావు, కె, విస్సయ్య, ఆర్ మురళి, కుమారి జయప్రదగారలు సంగీత కళకు త్యాగరాజోనర్చిన సేవను ప్రస్తుతించుచు ప్రసంగించిరి అధ్యక్షులు ఈఉత్సవములను ప్రతి సంవత్సరము జయప్రదముగ నిర్వహించుచున్న సంగీత కళా సమితి కృషిని అభినందించిరి రాత్రి 9 గంటలకు శ్రీ లోకే చిన రామన్న అధ్యక్షతన జరిగిన సంగీత కార్యక్రమములో మల్లన్న శాస్త్రి, డి,రాజేశ్వరరావు, ఆర్ మురళీధర్, ఎస్ లక్ష్మీనారాయణ, యం, రాధాకిషన్, మాధవరం కె సి వెంకటసుబ్బయ్య, నరుసయ్య, గంగాకిష్టయ్య, మల్లయ్య కుమారి జయప్రద, సావిత్రి, లోకే పాండురంగం, పి- రాజన్న, కె నరహరి తబలా బుచ్చయ్యగారలు రాత్రి వాద్యసంగీతములందు గల తమ ప్రతిభను ప్రదర్శించిరి

రెండవనాడు శ్రీ గంగారాజేశ్వరరావు కుచేలోపాఖ్యానమును, గొల్లురి మల్లన్న శాస్త్రిగారు 'జయప్రద'యను హరికథను చెప్పిరి

మూడవరోజు జరిగిన చౌచౌ కార్యక్రమములో కె- బి- ఎస్- పాఠశాల వారు శ్రీ ఆర్- మురళి రచించిన 'ధ్రువవిజయము ను నాటికనుమరియు ఉన్నత పాఠశాల విద్యార్థులు 'కృష్ణార్జున సంవాదము', 'హరిశ్చంద్రనాటక రిహార్సల్స్' అను నాటికలను మనోరంజకముగ ప్రదర్శించిరి-

కార్యక్రమాంతమున శ్రీ యన్- లక్ష్మీనారాయణ కళాసమితి కార్యదర్శి గారు ఉత్సవముల జయప్రదమొనరించుటలో సహకరించిన శ్రీయుతులు జి రాజలింగం, పి, అనంతం, జగన్నాథాచారిమున్నగువారలందరికి కృతజ్ఞతల సమర్పించిరి-

వ్యవసాయ మార్కెట్ కమిటీ

[మా వి]

ఖమ్మం ఫిబ్ర 8

స్థానిక వ్యవసాయ మార్కెటు కమిటీకి సంబంధించిన వర్తక ప్రతినిధుల ఎన్నిక మార్కెటు కమిటి కార్యాలయంలో డిప్యూటీ కలెక్టరు శ్రీ ఉమాపతిరావుగారి అధ్యక్షతన జరుపబడినవి శ్రీ మేళ్లచెర్వు వెంకట సూర్యలక్ష్మీనరసింహారావూ శ్రీ బెల్లంకొండ శ్రీహరి, శ్రీ రాయిపూడినారాయణరావు, శ్రీ చెరుకూరి రామకోటిగారలు ఎన్నికైనారు

సాయంత్రం మార్కెటు కమిటి కార్యాలయంలో జరిగిన కమిటి సమావేశంలో బడ్జెట్టుకు సంబంధించిన ప్రతిపాదనలు చర్చించబడినవి మరికొన్ని ప్రతిపాదనలు చర్చించవలసి వుండగా తిరిగి 12-2-59 తేదీకి సమావేశము వాయిదా వేయబడినదనితెలుస్తున్నది

కల్వకుర్తి ఖాదీ గ్రామోద్యోగ కేంద్రం

మహబూబ్‌నగరం ఫిబ్రవరి 8

కల్వకుర్తి ఖాదీ గ్రామోద్యోగ కేంద్రంలో నూరు అంబర్ చరఖాలు పని చేస్తున్నవి

ఈ కేంద్రమును ఇక్కడి మహిళలు బాగా వినియోగించుకొనగలుగుతున్నారు

అలంపురంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

మహబూబునగర్, ఫిబ్రవరి 8

గద్వాల డిప్యూటీ కలక్టర్ హాదబళి జాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు కె కె రెడ్డి బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసర్ గులామ్ సాబ్దాని వెంట తీసుకొని అలంపురం వెళ్లారు అక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రి స్థాపనకు రు 5 వేల సేకరించారు

శ్రీ రాళ్ళపల్లివారికి సన్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 8

ఫిబ్రవరి 9వ తేదీన శ్రీ కాళోజి నారాయణరావు అధ్యక్షతన సాయంత్రం 6 గంటలకు తెలుగుదేశం వారపత్రిక కార్యాలయంలో రేడియో అభిమానులు లైసెన్సుహోల్డర్ల సమావేశం జరుగుతుంది ఇదేరోజు సాయంత్రం 7 గంటలకు ఈ కార్యాలయములోనే శ్రీ రాళ్ళపల్లిఅనంతకృష్ణశర్మ గారికి సన్మానం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ సంగీత నృత్య నాటకోత్సవాల సందర్భంగా జరిగిన కూచిపూడి నాట్యం పోటీలలో గెలుపొందిన కుమారి కిలాంబి రాజకుమారి

ప్రజా సహకారంతోనే కళాభివృద్ధి సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

రు- 200, రచన కె-గంగాధరరావు) ఉత్తమరచన "నేరము-శిక్ష" (రచన:, శివం) ఉత్తమ నటుడు తస్మాత్‌జాగ్రతలో సోమసుందరం పాత్రధారి, ఉత్తమ నటి భవబంధాల్లో పద్మ పాత్రిధాలని ఉత్తమ హాస్యనటుడు ఇదేవిటిలో నటించిన ప్రసాద్ పాత్రధారి, ఉత్తమ అనుబంధ నటుడు వీలునామాలో వెర్రి కుమారుని పాత్రిధారి, ఉత్తమ రంగస్థలాలంకరణ విజయవాడ కల్పనాధి యేటర్ వారి "నేరము-శిక్ష", ప్రత్యేక బహుమతులు- ఇదేవిటి ధనరాజు పాత్రధారి, తస్మాత్ జాగ్రతలో కోమరయ్య, నేరము-శిక్షలో సి-ఐ-డి- ఇన్స్పెక్టర్, భవబంధాల్లో కళా పాత్రధారిణి

నాటకాలు దంత వేదాంతం (ప్రథమ- రు- 800 రచన భమిడిపాటి రాధాకృష్ణ), విముక్తుడు (ద్వితీయ రు- 100-రచన హిత శ్రీ), ఉత్తమ నటుడు విముక్తుడులో జయరాంపాత్రధారి, ఉత్తమనటి దంతవేదాంతంలో శాంతమ్మ పాత్రధారిణి, ఉత్తమ అనుబంధ నటుడు విముక్తుడులో ప్రొఫెసర్ పాత్రధారి, హాస్యనటుడు ఇల్లుకూలిందిలో నరసయ్య, రంగాలంకరణ స్కెచ్ చేరియట్ కల్చరల్ అసోసియేషన్ వారి "ధర్మపథం , ప్రత్యేక బహుమతులు- దంత వేదాంతం లో రంగబాధం, జ్ఞానశ్రీ, ధర్మపథములో నాగసేనాచార్యులు పాత్రధారులు

పౌరాణిక నాటకాలు: పోటీకి వచ్చిన రెండే రెండు "కృష్ణ రాయబారం", "సక్కుబాయి" ల మధ్య ప్రథమ బహుమతి రు 500 సమానంగా పంచబడింది సక్కుబాయి పాత్రధారిణికి అర్జునపాత్రధారికి ప్రత్యేక బహుమతులిచ్చారు

బహుమతులు పొందిన నాటకాలు, నాటకాలనుప్రదర్శించిననమాజాలుఇవి

కాళిదాస కళానిలయం నిజాంప్రాబాద్ (విముక్తుడు, కృష్ణరాయబారం) శ్రీ నవ్యకళా నాట్యమండలి, విజయవాడ (దంత వేదాంతం) కళావని, బాపట్ల (తస్మాత్ జాగ్రత), రాఘవ కళాసమితి, రాజమండ్రి (భవబంధాలు) శ్రీ కృష్ణదేవరాయ నాట్య కళాసమితిపొద్దుటూరు(సక్కుబాయి)

నిర్ణేతలుగా శ్రీ వేమూరి ఆంజనేయశర్మ, శ్రీ కొదాలి ఆదిశేషయ్య (పౌరాణిక నాటకాలకు), డా॥ బి రామరాజు, శ్రీ కాపీచాణక్య, శ్రీ ప్రసాదరావు (నాటకాలకు), శ్రీ అప్పారావుదొర, శ్రీ డి వి నరసరాజు శ్రీ త్రిపురనేని (నాటికలకు) వ్యవహరించారు.

హైదరాబాద్ చిత్రకారునికి బంగారు పతకం

హైదరాబాద్, ఫిబ్రవరి 8

హైదరాబాద్ కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్సు అండ్ క్రాఫ్ట్‌లో అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సుచదువుచున్న మహ్మద్ యాసిన్ అను విద్యార్థికి ఢిల్లీలో 19-3 జాతీయ కళాప్రదర్శనంలో అతని పెండ్లి ఊరేగింపు పెయింటింగ్‌కు లలితకళా అకాడమీచే బంగారు పతకం లభుకరించబడినది

భారతార్థతుని చేతులతో ఈబహుమతిని అందుకొనుటకు యాసిన్ ఢిల్లీ వెళ్లాడు ఈ బహుమతిని ఇంతకుముందు మరో హైదరాబాద్ ఆర్టిస్టు విద్యాభూషణ్ అందుకొన్నారు .... .

సైనిక కూటములపట్ల వ్యతిరేకత

అఫ్ఘన్ భారత ప్రధానుల మధ్య ఏకీభావం

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

భారత రాజధానిలోగల అఫ్ఘన్ ప్రధాని సర్దార్ మహమ్మద్ దావూద్ ప్రధాని నెహ్రూ తమ సంప్రదింపులలో పెక్కుఅంశాలపై ఏకీభావాన్ని వ్యక్తపరచారు సైనిక కూటములు మంచివికావని ప్రపంచ శాంతిపరిపోషణకై అన్ని దేశాలమధ్య స్నేహసహకారభావాలు కొనసాగాలనికోరారు.

వీరి సంప్రదింపుల తర్వాత వెలువడిన విదేశాంగ వ్యవహారాల మంత్రాంగ ప్రకటనలో ఉభయ నాయకులు అగ్రరాజ్యాలు సైనిక పోటీకి బదులు అభివృద్ధి లోపదేశాల ఆర్థికముగా అభివృద్ధి పరచుటకు తోడ్పడాలని కోరినట్లు వివరింపబడినది

ఐ. ఎ. ఎఫ్. ఏర్‌మెన్ రిక్రూట్‌మెంట్

ఇండియన్ ఏర్‌ఫోర్స్‌లో 1959 మార్చి 23 తేదీవరకు ఏర్‌మెన్ రిక్రూట్‌మెంటు చేసుకోబడును.

వయస్సు వేర్పుకోబడు తేది 17 నుండి 20 సంవత్సరములలోపు వయస్సు గలిగి యుండవలెను.

యోగ్యతలు: మెట్రిక్యులేషన్ లేకదానికి సమానమైన పరీక్ష ప్యాసయి యుండవలెను సాంకేతిక పనుల కొఱకు ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు లెక్కలు తప్పక చదివి యుండవలెను 5 వ గ్రూపుకు మాత్రము (మోటార్ ట్రాన్స్‌పోర్టు డ్రైవర్లు మరియు ఏర్ క్రాఫ్టు హ్యాండ్ జనరల్ డ్యూటీలు) మెట్రిక్యులేషన్ కానివారు అర్హులు.

ఫిజికల్ స్టాండర్డ్, ఎత్తు 5 అడుగులు, ఛెస్టు 30" గాలి పీల్చి 32" మరియు బరువు 105 పౌన్లకు తక్కువ లేక యుండవలెను ఐ ఎఫ్ / పోలీసు మరియు గ్రౌండ్ ట్రయినింగ్ ఇన్‌స్ట్రక్టర్లకు ఎత్తు 5'-6"మరియు మోటార్ ట్రాన్స్‌పోర్టు డ్రైవర్లకు ఎత్తు 5'-5"వుండవలెను దృష్టి, వినిపించుట సాధారణ ఆరోగ్యము మామూలుగా వుండవలెను.

సెలక్షన్- రిక్రూటింగ్ ఆఫీసులో ఇవ్వబడు పరీక్షలో ప్యాసయి వుండుటనుబట్టి వుండును

అర్హులయిన అభ్యర్థులు దిగువ సర్టిఫికెట్లతో వ్యక్తిగతముగా ఏర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసర్, ఎరవాడ, పూనా-6 వారిని 1959 ఫిబ్రవరి 2, 9, 16 తేదీలు మరియు 1959 మార్చి 2, 9, 23 తేదీలయందు కలువవచ్చును.

(1) విద్యాయోగ్యతల సర్టిఫికెట్లు (మెట్రిక్ / హెచ్. ఎస్ సి / ఎస్. ఎస్ సి. / సర్టిఫికెట్) ప్రతి సబ్జెక్టులో పొందిన మార్కులతో సహా (2) గెజిటెడ్ ఆఫీసర్/వేతనము పుచ్చుకొను / గౌరవనీయ మెజిస్ట్రేట్ ఇదివరకు చదివిన స్కూల్ ప్రధానోపాధ్యాయుని వంతకము చేయబడిన నడవడి యొక్క సర్టిఫికేటు. (3) 18 సం॥ వయస్సులోపు వుండే యెడల తల్లిదండ్రుల అంగీకారపు పత్రము. ఈ పత్రము ఏర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసునుండి పొందవచ్చును

ఏర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసర్ దిగువ చూపబడిన ప్రదేశములలో కూడా వాటికి ఎదురుగా చూప